షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

సంపుటి : 1  సంచిక : 228  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  ఆదివారం 30 జూన్ 2024  పేజీలు 8 : వెల 3/-  ఒంగోలు

VOLUME : 01 ISSUE : 228 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE  June 30, 2024  PAGES : 8 PRICE : 3/-

## టీ20 టైటిల్ విజేత భారత్

11 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెర

సౌతాఫ్రికాతో ఫైనల్లో 7 పరుగుల తేడాతో విజయం

ఉత్కంఠగా సాగిన ఫైనల్ మ్యాచ్

11 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు టీమిండియా తెరదించింది. సంచలన ప్రదర్శనతో టీ20 ప్రపంచకప్ 2024 టైటిల్‌ను సొంతం చేసుకుంది. సౌతాఫ్రికాతో శనివారం ఉత్కంఠగా సాగిన ఫైనల్లో భారత్ 7 పరుగల తేడాతో గెలుపొందింది. జస్‌ప్రీత్ బుమ్రా(2/18) అసాధారణ ప్రదర్శన టీమిండియాను విజేతగా నిలబెట్టింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 176 పరుగులు చేసింది.

మిగతా 2లో..



- 1న ఉదయమే పంపిణీకి ఆదేశాలు
- సింఎం పెన్షన్ల పంపిణీ షెడ్యూలు ఖరారు
- పెనుమాకలో నేరుగా అందచేయనున్న బాబు
- ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ
- 1నే 90శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి
- బ్యాంకుల నుంచి ముందే నగదు తెప్పించుకోవాలి

**కలెక్టర్లతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్**

# పెన్షన్ పండుగ..

## చంద్రబాబు చేతుల మీదుగా పెన్షన్ల పంపిణీ

## ఏదో ఒక గ్రామంలో పంపిణీ చేసేందుకు ఆలోచన

ఏపీలో అధికారంలోకి వస్తే పెన్షన్లు నాలుగు వేల రూపాయలకు పెంచుతామని ఎన్ని కల్లో చంద్రబాబు ప్రకటించారు. అనుకున్నట్లుగానే ఎన్నికల్లో కూటమి గ్రాండ్ విక్టరీ సాధించింది. అనంతరం సీఎంగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్ల, పెన్షన్ల పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ లపై తొలి సంతకం చేశారు. మంత్రి వర్గ సమావేశంలో కేబినెట్ పెన్షన్ల పెంపుకు ఆమోదం తెలిపింది. దీంతో జూలై 1న పెన్షన్లను పంపిణీ చేయనున్నారు సీఎం చంద్రబాబు.



అమరావతి,జూన్29(షణ్ముఖవెలుగు): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వృద్ధాప్య పెన్షన్లను భారీగా పెంచారు. అన్ని రకాల పెన్షన్లను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా తానే స్వయంగా వెళ్లి పంపిణీ చేయాలని చంద్రబాబు నిర్ణయించుకున్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేయనున్నారు. ఏ లబ్ధిదారుల ఇళ్లకు వెళతారన్నది అధికారికంగా ప్రకటించనున్నారు. తాడేపల్లి మండలం పెనుమాక గ్రామంలో చంద్రబాబు పెన్షన్లను లబ్దిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేసే అవకాశం ఉంది. మరోవైపు జూలై1. ఉదయం 6 గంటలకు ఫెన్షన్లు పంపిణీచేపట్టాలని

మిగతా 2లో..





# ప్రజా సమస్యలు ఎన్నో ఉన్నాయి

వాటన్నింటినీ పరిష్కరించాల్సిన బాధ్యత నాపై ఉంది

ప్రజా ఇబ్బందులు చూస్తుంటే ఎంతో బాధనిపిస్తోంది

గత ప్రభుత్వం పనిచేయకనే ఇన్ని సమస్యలు

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**ఎన్టీఆర్ భవన్‌లో ప్రజా సమస్యలపై వినతులు స్వీకరణ**

అమరావతి,జూన్29(షణ్ముఖవెలుగు): ఐదేళ్లు ప్రజలు జగన్ ప్రభుత్వంలో ఎన్ని ఇబ్బందులు పడ్డారో వచ్చే విజ్ఞాపనలు చూస్తే అర్ధమవుతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజా సమస్యలు ఎన్నో ఉన్నాయి, వాటన్నింటినీ పరిష్కరించాల్సిన బాధ్యత తనపై ఉందని తెలిపారు. పార్టీ కేంద్ర కార్యాలయ%శీ% ఎన్టీఆర్ భవన్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం) ప్రజా సమస్యలపై వినతులు స్వీకరించారు. వినతులు వెల్లువలా వచ్చాయి. కార్యకర్తలు, శ్రేణుల నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు వినతులు స్వీకరించారు. భారీగా తరలివచ్చిన కార్యకర్తలతో

మిగతా 2లో..

## జూలై 1నుంచి కాకినాడలో జనసేనాని పర్యటన

**గొల్లప్రోలులో పెషన్లు పంపిణీ చేయనున్న డిప్యూటి సిఎం**

కాకినాడ,జూన్29 (షణ్ముఖవెలుగు): కాకినాడ జిల్లాలో పర్యటించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి

మిగతా 2లో..

## కొండగట్టును దర్శించుకున్న పవన్ కళ్యాణ్

ఆలయంలో ప్రత్యేక పూజలుచేసిన డిప్యూటి సిఎం

దారిపొడువునా అభిమానుల నీరాజనాలు

కొండగట్టు,జూన్29(షణ్ముఖవెలుగు): ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవన్‌ను చూసేందుకు భారీ సంఖ్యలో స్థానికులు ఆలయానికి

మిగతా 2లో..



## అమరావతిలో ప్రభుత్వ భవనాలు నిర్మాణానికి

# అడుగులు

1575 ఎకరాల భూమి నోటీఫై..

ప్రభుత్వ కాంప్లెక్స్ భవనాలను నోటిఫై చేస్తూ సీఆర్డీఏ గెజిట్



అమరావతి,జూన్29(షణ్ముఖవెలుగు): అమరావతి రాజధాని పరిధిలో భవనాల నిర్మాణాలపై ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ మేరకు అమరావతిలో చేపట్టనున్న ప్రభుత్వ కంప్లెక్స్ భవనాలను నోటిఫై చేస్తూ సీఆర్డీఏ గెజిట్ జారీ చేసింది. దీంతో అమరావతిలో ప్రభుత్వ భవనాలు నిర్మించనున్నారు. భవనాల సముదాయ నిర్మాణం కోసం 1575 ఎకరాల భూమిని నోటీఫై చేస్తూ గెజిట్ విడుదలైంది. సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు, అధికారులు, ప్రజాప్రతినిధుల

మిగతా 2లో..

## ఎయూ విసి, రిజిస్ట్రార్‌ల రాజీనామా

వారి అక్రమాలపై విచారణకు విద్యార్థుల డిమాండ్

క్యాంపస్‌లో పర్యటించిన ఎంపి సిఎం రమేశ్, ఎమ్మెల్యే గంటా

వేమన వర్సిటీ విసి, రిజిస్ట్రార్‌ల రాజీనామా

**ఆమోదించిన ఉన్నత విద్యామండలి**

విశాఖపట్నం,జూన్29(షణ్ముఖవెలుగు): ఏయూలో చాలా అక్రమాలు, అన్యాయాలు జరిగాయని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ తెలిపారు. విసి ప్రసాద్ రెడ్డి రాజీనామా చేసినా వదిలేది లేదని, ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు

మిగతా 2లో..

## పోలవరాన్ని అందరూ కలసి దెబ్బతీసారు

బిజెపి, టిడిపి, వైసిపిలపై షర్మిల విమర్శలు

అమరావతి,జూన్29(షణ్ముఖవెలుగు): పోలవరం ప్రాజెక్ట్‌పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల షాకింగ్ కామెంట్స్ చేశారు. కర్ణుడి చావుకి సవాలక్ష కారణాలు అన్నట్లుగా పోలవరం విధ్వంసానికి అసలు కారకులు బీజేపీ, టీడీపీ ,వైసీపీ పార్టీలే కారణమని ఆరోపించారు. ఈ ప్రాజెక్ట్ కట్టి 28లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వడం దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ ఆశయమని గుర్తుచేశారు. ట్విట్టర్ వేదికగా ఎన్డీఏ ప్రభుత్వం, మాజీ సీఎం జగన్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. పంతాలు

మిగతా 2లో..

## శ్రీవారిదర్శనంలో పారదర్శకతకు పెద్దపీట

**దరఖాస్తులతో ఆధార్ అనుసంధానం**

సమీక్షలో ఇవో జె.శ్యామలరావు

శ్రీవారి లడ్డునాణ్యత మరింత పెంచండి

టీటీడీ ఈవో జె.శ్యామలరావు ఆదేశాలు

తిరుమల,జూన్29(షణ్ముఖవెలుగు): శ్రీవారి భక్తులకు టీటీడీ అందిస్తున్న ఆన్‌లైన్ అప్లికేషన్ సేవలకు ఆధార్‌ను లింక్ చేయడం ద్వారా పారదర్శకతతో పాటు దళారీ వ్యవస్థను నియంత్రించేందుకు వీలవుతుందని టీటీడీ ఈవో జె.శ్యామలరావు చెప్పారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో శనివారం యూఐడీఏఐ నుంచి వచ్చిన అధికారులు, టీసీఎస్ జియో,


మిగతా 2లో..



## చైనా సరిహద్దుల్లో విషాదకర ఘటన

- వరద ఉధృతికి కొట్టుకుపోయిన ట్యాంక్
- ట్యాంక్‌తో సహా కొట్టుకుపోయిన ఐదుగురు జవాన్లు
- ఆకస్మిక వరదలే కారణమని రక్షణశాఖ వెల్లడి

**తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేసిన రాజ్‌నాథ్‌సింగ్**



లద్దాఖ్,జూన్29(షణ్ముఖవెలుగు): చైనా సరిహద్దుల్లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్ లోని వాస్తవాధీన రేఖ సమీపంలో గల న్యోమా-చుషుల్ ప్రాంతంలో భారత సైన్యం విన్యాసాలు చేస్తుండగా ఆకస్మిక వరదలు సంభవించాయి.

మిగతా 2లో..

## మొదలైన అమర్‌నాథ్ యాత్ర

భారీగా భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రారంభం

జమ్ము,జూన్29(షణ్ముఖవెలుగు): భక్తులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న అమర్‌నాథ్ యాత్ర శనివారం మొదలయింది. పవిత్ర గుహలో శివలింగ దర్శనానికి భక్తులు భారీ ఎత్తున్న రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 48 కిమీ. నున్వాన్-పహల్గామ్ మార్గం, 14 కిమీ. బల్తాల్ మార్గం గుండా యాత్రికుల

మిగతా 2లో..



## రేషన్ మాఫియాకు కాకినాడ అడ్డా

రెండోరోజూ మంత్రి నాదెళ్ల తనిఖీలు

సిఐడి విచారణ కోరుతామని వెల్లడి

కాకినాడ,జూన్29(షణ్ముఖవెలుగు): రేషన్ మాఫియాకు కాకినాడ అడ్డాగా మారిందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. కాకినాడలో రేషన్ మాఫియా అక్రమాలపై సీఐడీ విచారణ కోరతామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. పౌరసరఫరాల శాఖపై కాకినాడలో రెండో రోజు నిర్వహించిన సమీక్షను నిర్వహించారు. రేషన్ మాఫియాకు కాకినాడ అడ్డాగా మారిందని ఆరోపించారు. అశోక ఇంటర్నేషనల్ హెచ్ 1 గోదాంను

మిగతా 2లో..



# టీ20 టైటిల్ విజేత భారత్

మొదటిపేజీ తరువాయి..

విరాట్ కోహ్లీ(59 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 76) హాఫ్ సెంచరీతో సత్తా చాటగా.. అక్షర్ పటేల్(31 బంతుల్లో ఫోర్, 4 సిక్స్‌లతో 47)కీలక ఇన్నింగ్స్ ఆడాడు. సౌతాఫ్రికా బౌలర్లలో కేశవ్ మహారాజ్(2/23), అన్రిచ్ నోర్కియా(2/26) రెండేసి వికెట్లు తీయగా.. మార్కో జాన్సెన్, కగిసో రబడా తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన సౌతాఫ్రికా.. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 165 పరుగులు చేసి ఓటమిపాలైంది. హెన్రీచ్ క్లాసెన్(27 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్స్‌లతో 52) విధ్వంసకర హాఫ్ సెంచరీతో చెలరేగగా.. క్వింటన్ డికాక్(31 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 39), ట్రిస్టన్ స్టబ్స్ కీలక ఇన్నింగ్స్ ఆడారు. భారత బౌలర్లలో హార్దిక్ పాండ్యా(3/20) మూడు వికెట్లు తీయగా.. జస్‌ప్రీత్ బుమ్రా(2/18), అర్ష్‌దీప్ సింగ్(2/20) రెండేసి వికెట్లు పడగొట్టారు. అక్షర్ పటేల్ ఓ వికెట్ తీసాడు. 177 పరుగుల లక్ష్యచేధనలో సౌతాఫ్రికాకు ఆరంభంలోనే బిగ్ షాక్ తగిలింది. రీజా హెండ్రిక్స్‌ను బుమ్రా(4) స్టన్నింగ్ డెలివరీతో క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆ వెంటనే అర్ష్‌దీప్ సింగ్ కీపర్ క్యాచ్‌గా మార్క్‌రమ్(4)ను పెవిలియన్ చేర్చాడు. దాంతో 12 పరుగులకే సౌతాఫ్రికా 2 కీలక వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో క్వింటన్ డికాక్, ట్రిస్టన్ స్టబ్స్ జట్టును ఆదుకున్నారు. దూకుడుగా ఆడుతూ వేగంగా పరుగులు చేశారు. 58 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో ప్రమాదకరంగా మారిన ఈ జోడీని అక్షర్ పటేల్ విడదీసాడు. స్టబ్స్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. క్రీజులోకి వచ్చిన హెన్రీచ్ క్లాసెన్ తనదైన శైలిలో చెలరేగాడు. క్వింటన్ డికాక్‌ను అర్ష్‌దీప్ సింగ్ ఔట్ చేసినా.. క్లాసెన్ భారీ సిక్స్‌లతో విరుచుకుపడ్డాడు. ముఖ్యంగా భారత స్పిన్నర్లపై తన ప్రతాపం చూపించాడు. ఈ క్రమంలో అతను 23 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అతన్ని హార్దిక్ పాండ్యా ఔట్ చేయడంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. 18వ ఓవర్‌లో బుమ్రా స్టన్నింగ్ డెలివరీతో మార్కో జాన్సెన్(2)ను క్లీన్ బౌల్డ్ చేసి 2 పరుగులే ఇచ్చాడు. దాంతో చివరి 12 బంతుల్లో సఫారీ విజయానికి 19 పరుగులు అవసరమయ్యాయి. 19వ ఓవర్ వేసిన అర్ష్‌దీప్ సింగ్ 4 పరుగులే ఇవ్వడంతో ఆఖరి ఓవర్‌లో 15 రన్స్ చేయాల్సి వచ్చింది. తొలి బంతికి సూర్య సూపర్ క్యాచ్‌తో డేవిడ్ మిల్లర్ పెవిలియన్ చేరాడు. ఐదో బంతికి కగిసో రబడా కూడా ఔటవ్వడంతో టీమిండియా విజయం లాంఛనమైంది.

## జూలై 1నుంచి కాకినాడలో జనసేనాని పర్యటన

మొదటిపేజీ తరువాయి..

కొణిదెల పవన్ కళ్యాణ్ షెడ్యూల్ సిద్ధం అయ్యింది. అందుకు సంబంధించిన షెడ్యూల్ విడుదల అయింది. జులై 1వ తేదీ నుంచి 3 రోజుల పాటు పవన్ కళ్యాణ్ పర్యటన ఉండబోతుందని ప్రకటించారు. తొలి రోజు గొల్లప్రోలులో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.. ఆ తర్వాత పిఠాపురం జనసేన నేతలతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. అలాగే, జూలై 2వ తేదీన కాకినాడ కలెక్టరేట్ లో పంచాయతీరాజ్, ఇరిగేషన్, అటవీ శాఖ అధికారులతో సమీక్ష డీప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అలాగే, జులై 2వ తేదీన సాయంత్రం జనసేన పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమావేశం కానున్నారు. ఇక, జులై 3న ఉదయం ఉప్పాడ కొత్తపల్లి సముద్ర ప్రాంతాన్ని పరిశీలించనున్నారు. ఆ తర్వాత సాయంత్రం పిఠాపురంలో వారాహి కృతజ్ఞతా సభలో ఆయన ప్రసంగించనున్నారు. అయితే, ఇవాళ ( శనివారం ) పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత తెలంగాణలోని కొండగట్టు అంజన్నను దర్శించుకుని ప్రత్యేకంగా పూజలు నిర్వహించి.. మొక్కులను చెల్లించుకున్నారు. కాగా, కొండగట్టుకు వెళ్తుండగా తెలంగాణలోని బీజేపీ-జనసేన పార్టీలకు చెందిన కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఆయనకు ఘన స్వాగతం పలికారు.

## పోలవరాన్ని అందరూ కలసి దెబ్బతీసారు

మిగతా 2లో..

పట్టింపులకు పోయి జీవనాడిపై ఇన్నాళ్లు జరిగింది రాజకీయ దాడి తప్ప మరోకటి కాదని విమర్శించారు. విభజన సమయంలో పోలవరానికి కాంగ్రెస్ జాతీయ హోదా ఇస్తే... మోదీ సర్కార్ ఆ బాధ్యత పదేళ్లు విస్మరించి నిధులు ఇవ్వకుండా సవతి తల్లి ప్రేమ చూపించిందని మండిపడ్డారు. కేంద్రం కట్టాల్సిన ప్రాజెక్ట్‌ను తానే కడతానని చెప్పి పోలవరం, సోమవారం అంటూ హడావిడి తప్ప చంద్రబాబు మొదటి ఐదేళ్లలో చేసింది శూన్యం. రివర్స్ టెండరింగ్ పేరుతో మాజీ సీఎం జగన్ అంచనా వ్యయం పెంచాడే తప్పా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. రూ.10 వేల కోట్లతో కాంగ్రెస్ హయాంలో పూర్తి కావాల్సిన ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేసి... అక్షరాల 76 వేల కోట్లు పెంచారు. ప్రాజెక్ట్ కట్టాలంటే మరో ఐదేళ్లు పడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నారు. కేంద్రాన్ని శాసించే అధికారం మీ దగ్గరుంది కాబట్టి త్వరగా పూర్తి చేయాలి. పూర్తి స్థాయి నిధులు తెచ్చి,రాష్ట్రంపై ఆర్థిక భారం పడకుండా చూడాలి. పోలవరం త్వరగా పూర్తి చేయాలని షర్మిల డిమాండ్ చేశారు.

## మొదలైన అమర్‌నాథ్ యాత్ర

మొదటిపేజీ తరువాయి..

మొదటి బ్యాచ్ కదిలింది. రెండు మార్గాలల్లోని యాత్రికుల బ్యాచ్ లను సంబంధిత డిప్యూటీ కమిషనర్లతో పాటు పోలీసు, సివిల్ అధికారులు సాగనంపారు. జమ్మూలోని భగవతి నగర్ లోని యాత్రి నివాస్ బేస్ క్యాంపు నుంచి 4603 భక్తుల మొదటి బ్యాచ్కు జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ సిన్హా జెండా ఊపి పంపారు. 1881 మంది యాత్రికులు ఉన్న రెండో బ్యాచ్ ను కూడా భగవతి నగర్ బేస్ క్యాంప్ నుంచి పంపారు. భక్తుల రక్షణ కోసం పోలీసులు, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, ఇండో-టిబెటన్ బార్డర్ పోలీసులను మోహరించారు. వైమానిక నిఘా కూడా పెట్టారు. ఇదిలావుండగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పవిత్ర యాత్రకు ఉపక్రమించిన యాత్రికులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పరమశివుడి ఆశీస్సులతో భక్తులందరూ వర్ధిల్లాలని కోరారు.

## రేషన్ మాఫియాకు కాకినాడ అడ్డా

మొదటిపేజీ తరువాయి..

తనిఖీ చేసి నిల్వ ఉంచిన బియ్యాన్ని పరిశీలించారు. నాణ్యత లేని 5,300 మెట్రిక్ టన్నుల బియ్యం సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. గోదాంలోని నిల్వలపై స్టాక్ రిజిస్టర్ లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకినాడ పోర్టును వైసీపీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి కుటుంబం ఆక్రమించి అక్రమంగా బియ్యం ఎగుమతి చేస్తుందని ఆరోపించారు. రేషన్ బియ్యం అక్రమాల తనిఖీ కోసం బృందాలను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. తనిఖీలు పూర్తయ్యేవరకు బియ్యం ఎగుమతులు ఆపేస్తామని వివరించారు. కాకినాడ పోర్టు నుంచి ఇతర దేశాలకు రేషన్ సరకులు వెళ్తున్నాయని



తెలిపారు. రేషన్ మాఫియా అక్రమాలపై సీఐడీ విచారణ కోరతామన్నారు. పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టోల్‌గేట్‌ల వద్ద సీసీ కెమెరా దృశ్యాల ఆధారంగా విచారణ జరుపుతాం. కాకినాడలో తొలిరోజు తనిఖీల్లో 6 గోదాముల్లో లోపాలు గుర్తించాం. రేషన్ బియ్యం అక్రమ నిల్వలు గుర్తించాం. 7615 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం సీజ్ చేశాం. కాకినాడలో ఒక వ్యవస్థీకృత మాఫియా ఏర్పడింది. ఇక్కడి రేషన్ మాఫియా సొంత నౌకనే ఏర్పాటు చేసుకునే స్థాయిలో ఉంది. కాకినాడ పోర్టు అంటేనే అందరూ భయపడుతున్నారు. నిన్నటి తనిఖీల్లో ఆరు సంస్థల పాత్రను గుర్తించాం. వీటిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం' అని నాదెండ్ల మనోహర్ తెలిపారు.

## శ్రీవారిదర్శనంలో పారదర్శకతకు పెద్దపీట

మొదటిపేజీ తరువాయి..

టీటీడీ ఐటీ విభాగంతో ఈవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ఇదివరకే టీటీడీ దర్శనం, వసతి, ఆర్జిత సేవలు, శ్రీవారి సేవ తదితర సేవలను ఆన్‌లైన్ ద్వారా భక్తులు బుక్ చేసుకునేందుకు వీలు కల్పిస్తోందన్నారు. ఈ అప్లికేషన్ల ద్వారా కూడా దళారుల బెడద తప్పడం లేదని, వాటిని నియంత్రించడానికి ఆధార్ లింక్ చేసేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఐటీ అధికారులకు సూచించారు. ఆధార్ ద్వారా యాత్రికుల గుర్తింపు, పరిశీలన, బయోమెట్రిక్ వెరిఫికేషన్ ఎలా చేయాలి, ఆధార్ డూప్లికేషన్ ఎలా నిరోధించాలి తదితర అంశాలపై చర్చించారు. అంతకుముందు ఆధార్‌ను ఏ విధంగా అప్లికేషన్ లకు లింక్ , తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. శ్రీవారి లడ్డు ప్రసాదాలు మరింత రుచిగా, నాణ్యత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని టీటీడీ ఈవో జె. శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో శనివారం ఈవో కార్యాలయంలో టీటీడీ అధికారులు, డైరీ నిపుణులతో ఆయన సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, మరింత నాణ్యమైన నెయ్యిని ఎలా కొనుగోలు చేయాలి, కొనుగోలు చేసిన నెయ్యిని ప్రస్తుతం పరీక్షిస్తున్న విధంగా కాకుండా మరింత అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎలా పరీక్షించాలి తదితర అంశాలపై, అందుకు తీసుకోవలసిన మార్పులను తెలియజేయాలని ఆయన నిపుణులను కోరారు. తరువాత ప్రముఖ డెయిరీ నిపుణులు విజయభాస్కర్ రెడ్డి, సురేంద్రనాథ్ లడ్డు నాణ్యత పెంచేందుకు ఎస్ఎస్ఐ నిబంధనల ప్రకారం నాణ్యమైన నెయ్యిని ఎలా తయారు చేస్తున్నారు, ఫుడ్ సేఫ్టీ అథారిటీ ఆఫ్ ఇండియా అగ్ మార్క్, టీటీడీ నిబంధనల ప్రకారం నెయ్యి నాణ్యత ఎలా ఉండాలనే విషయమై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారు వివరించారు. నాణ్యమైన నెయ్యి యొక్క ప్రామాణిక విలువల గురించి వారు తమ పిపిటిలో తెలిపారు. త్వరలో లడ్డు నాణ్యత మరింత పెంచడానికి అవసరమైన నెయ్యి సమకూర్చుకోవడానికి సమగ్ర నివేదిక సమర్పిస్తామన్నారు.ఈ సమావేశంలో జెఈఓ గౌతమి, ఎస్వి గోశాల డైరెక్టర్ హరినాథ్ రెడ్డి, కొనుగోలు జిఎం మురళీకృష్ణ, ఎస్ఇ-2 జగదీశ్వర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కొండగట్టును దర్శించుకున్న పవన్ కళ్యాణ్

మొదటిపేజీ తరువాయి..

తరలివచ్చారు. శనివారం ఉదయం హైదరాబాద్ నుంచి బయలు దేరిన పవన్‌కు.. మార్గమధ్యలో ప్రజలు ఘన స్వాగతం పలికారు. తుర్కపల్లి క్రాస్ రోడ్స్ వద్ద జనసేన నాయకులు గజమాలతో ఆయనను సత్కరించారు. పవన్ రాక నేపథ్యంలో.. జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. హైదరాబాద్‌లోని తన నివాసం నుంచి రోడ్డుమార్గంలో శనివారం ఉదయం ఆయన కొండగట్టుకు బయల్దేరారు. ఈ సందర్భంగా ఆయనకు దారి పొడవునా అభిమానులు ఘనస్వాగతం పలికారు. ముందుగా హైదరాబాద్ శివారులోని తుర్కపల్లిలో పవన్ కల్యాణ్‌ను చూసేందుకు భారీగా తరలివచ్చారు. తుర్కపల్లి నుంచి బయల్దేరిన తర్వాత సిద్దిపేట జిల్లా ములుగు మండలం వంటిమామిడి వద్ద కూడా జనసేన అధినేతకు ఘన స్వాగతం లభించింది. అక్కడ పవన్ కల్యాణ్‌ను గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అభిమానులు అందించిన వీరఖడ్గంతో ఆయన ఫొటోలకు పోజులిచ్చారు.

అనంతరం అభిమానులకు అభివాదం చేసుకుంటూ కొండగట్టుకు బయల్దేరి వచ్చారు. ఏపీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించడంతో పవన్ కల్యాణ్ వారాహి అమ్మవారి దీక్షను చేపట్టారు. 11 రోజుల పాటు నిష్టతో ఈ దీక్షను పాటించనున్నారు.

ఈ క్రమంలోనే తమ ఇలవేల్పు అయిన కొండగట్టు ఆంజనేయ స్వామిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా, గత ఏడాది ఎన్నికలకు ముందు ప్రచారం మొదలుపెట్టిన పవన్ కల్యాణ్.. తన వారాహి ప్రచార రథానికి కొండగట్టులోనే ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం వారాహి విజయయాత్రను నిర్వహించారు.




## ఎయూ విసి, రిజిస్ట్రార్‌ల రాజీనామా

మొదటిపేజీ తరువాయి..

ఫిర్యాదు చేస్తామని చెప్పారు. ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రసాద్ రెడ్డి, రిజిస్ట్రర్ జేమ్స్ స్టీఫెన్ రాజీనామాలతో యూనివర్సిటీలో విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. వైసీపీ సమయంలో చేసిన అక్రమాలపై, చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు డిమాండ్ చేశారు. శనివారం ఏయూలో ఎంపీ సీఎం రమేష్, గంటా శ్రీనివాసరావు, వెలగపూడి వంశీకృష్ణ యాదవ్ రాజీనామాలతో యూనివర్సిటీలో పర్యటించారు. ఉద్యోగులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. న్యాయపరమైన విచారణ చేయిస్తామని తెలిపారు. విశ్వవిద్యాలయంలో రాజకీయాలు ఉండకూడదని అన్నారు.




విశ్వవిద్యాలయంలో రాజకీయ నాయకుల విగ్రహాలు ఉండకూడదన్నారు. అధ్యాపకులు,విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకోని ముందుకు వెళ్తామని ఎంపీ సీఎం రమేష్ తెలిపారు. దేశంలో ఎక్కడలేని విధంగా స్పెషల్ ఎగ్జామ్స్ నిర్వహించారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఏయూలో ప్రసాద్ రెడ్డి అనేక అవకతవకలకు పాల్పడ్డారన్నారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రసాద్ రెడ్డి వలన ఇబ్బందులకు గురైన వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఏయూకు పూర్వవైభవం తీసుకువస్తామని గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. యోగి వేమన వర్సిటీ(వైవీయూ) ఉప కులపతి చింతా సుధాకర్, రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్య రాజీనామా చేశారు. వారి రాజీనామాలను ఉన్నత విద్యామండలి ఆమోదించింది. వీరిద్దరూ వైకాపాతో అంటకాగినట్లు ఆరోపణలున్నాయి. ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్‌గా వైవీయూ ప్రిన్సిపల్ రఘునాథ్‌రెడ్డికి ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. మరోవైపు విక్రమ సింహపురి వర్సిటీ రిజిస్ట్రార్ పదవికి రామచంద్రారెడ్డి రాజీనామా చేశారు. అనంతరం కడపలోని వైవీయూలో ప్రొఫెసర్‌గా చేరారు. నిబంధనలకు విరుద్ధంగా కడప ఆర్కిటెక్చర్ అండ్ ÷న్ ఆర్ట్స్ వర్సిటీ రిజిస్ట్రార్‌గా ఉన్న సురేంద్రనాథ్‌రెడ్డి రిలీవ్ అయ్యారు. ప్రభుత్వం మారడంతో తనను రిలీవ్ చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. ఆయన దరఖాస్తును పరిశీలించిన ప్రభుత్వం రిలీవ్ చేయాలని నిర్ణయించింది. దీంతో ఆయన తిరిగి వైవీయూలో ప్రొఫెసర్‌గా చేరనున్నారు. మూడేళ్లపాటు సురేంద్ర ఆర్కిటెక్చర్ వర్సిటీ రిజిస్ట్రార్‌గా వ్యవహరించారు.

## ప్రజా సమస్యలు ఎన్నో ఉన్నాయి



మొదటిపేజీ తరువాయి..

పార్టీ కార్యాలయం కిక్కిరిసిపోయింది. వివిధ వర్గాల నుంచి వచ్చిన అనేక విజ్ఞాపనలు స్వీకరించారు. చెమటతో తడిసిపోతూ కూడా ప్రజా వినతులు తీసుకునేందుకు సీఎం చంద్రబాబు ఎక్కువ సమయం కేటాయించారు. గత ప్రభుత్వం సరిగా చేయలేదు కాబట్టే, ఇన్ని సమస్యలతో ప్రజలు పోటెత్తుతున్నారని చెప్పారు. ప్రజా ఇబ్బందులు చూస్తుంటే ఎంతో బాధనిపిస్తోందని అన్నారు. గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వం దెబ్బతిన్న రహదారుల గుంతలు కూడా పూడ్చలేదని మండిపడ్డారు.ఇప్పుడు వర్షాకాలం ప్రారంభమవట%శీ%తో దెబ్బతిన్న రహదారులతో ప్రజలు నరకం చూస్తున్నారన్నారు. దెబ్బతిన్న రహదారుల గుంతలు పూడ్చే కార్యక్రమం కూడా వెంటనే చేపడతామని హామీ ఇచ్చారు. ప్రజాసమస్యల పరిష్కారానికి త్వరలోనే ఓ ప్రత్యేక వేదిక ఏర్పాటు చేస్తామని ఉద్ఘాటించారు. పార్టీ కార్యాలయంలో కూడా ప్రజా సమస్యలు గుర్తించి వాటికి సత్వర పరిష్కారం లభించేలా వచ్చే వారం నుంచి చర్యలు చేపడతామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.



## చైనా సరిహద్దుల్లో విషాదకర ఘటన

మొదటిపేజీ తరువాయి..

ఈ ఘటనలో ఐదుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. లేహ్‌కు 148 కిలోమీటర్ల దూరంలోని బోధి నదిలో శనివారం తెల్లవారుజామున ఈ ప్రమాదం చోటుచేసుకుంది. విన్యాసాల్లో భాగంగా యుద్ధ ట్యాంక్‌లతో నదిని దాటుతుండగా ఈ వరదలు సంభవించాయి. దీంతో నదిలో నీటి ఉధృతి పెరిగి టీ-72 ట్యాంక్ మునిగిపోయింది. అందులోని ఐదుగురు జవాన్లు నదిలో కొట్టుకుపోయారు. అప్రమత్తమైన సైన్యం వెంటనే సహాయక చర్యలు చేపట్టింది. జవాన్ల కోసం నదిలో



గాలించింది. అయితే, దురదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో వారంతా ప్రాణాలు కోల్పోయినట్లు రక్షణశాఖ అధికారులు వెల్లడించారు. ఐదుగురి మృతదేహాలను గుర్తించినట్లు తెలిపారు. మృతుల్లో జూనియర్ కమిషన్డ్ అధికారి కూడా ఉన్నారు. ప్రమాదంపై కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ట్యాంక్‌తో నదిని దాటుతుండగా జరిగిన దురదృష్టకర ఘటనలో ఐదుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోవడం విచారకరం. దేశం కోసం మన సైనికుల అపార సేవను ఎప్పటికీ మర్చిపోలేం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఈ క్లిష్ట సమయంలో యావత్ దేశం వారికి అండగా నిలుస్తుందని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## పెన్షన్ పండుగ..

మొదటిపేజీ తరువాయి..

ఆదేశించారు. పెన్షన్ లబ్దిదారులకు ఇప్పటికే చంద్రబాబు బహిరంగలేఖ రాశారు. ఏ ఆశలు, ఆకాంక్షలతో అయితే మీరు ఓట్లు వేసి గెలిపించారో వాటిని నెరవేర్చడమే తక్షణ, ప్రథమ కర్తవ్యం. మ్యానిఫెస్టోలో చెప్పినట్లు పింఛన్ ను ఒకేసారి రూ. 1000 పెంచి. ఇకపై రూ.4000 ఇస్తున్నాం. దివ్యాంగులకు రూ.3000 పెంచి ఇక నుంచి రూ.6000 ఇస్తున్నందుకు సంతోషంగా ఉంది. 28 వర్గాలకు చెందిన 65,18,496 మంది పింఛన్ లబ్దిదారులకు జూలై 1వ తేదీ నుంచే పెంచిన పింఛన్లు ఇంటి వద్దనే అందిస్తున్నాము. కొత్త ప్రభుత్వం ముందు అనేక ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పడిన తొలిరోజు నుంచే మంచి చేసే నిర్ణయాలు తీసుకున్నామని లేఖలో తెలిపారు. పింఛన్ల పెంపు వల్ల ప్రభుత్వంపై నెలకు అదనంగా రూ.819 కోట్ల భారం పడుతున్నా.. ప్రజా శ్రేయస్సుకోసం ఈ నిర్ణయం వెంటనే అమల్లోకి తెచ్చామని లేఖలో పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో వికృత రాజకీయాలకోసం నాటి అధికార పక్షం మిమ్మల్ని పింఛన్ విషయంలో ఎంతో క్షోభ పెట్టింది. ఆ మూడు నెలల పాటు మీరు పింఛన్ అందుకోవడానికి పడిన కష్టాలు చూసి నేను చలించిపోయాను. మండుటెండలో, వడగాడ్పుల మధ్య మీరు పడిన అగచాట్లు చూసి? ఏప్రిల్ నెల నుంచే పింఛన్ పెంపును వర్తింపచేస్తానని మాటిచ్చాను. అందులో భాగంగా ఏప్రిల్, మే, జూన్ నెలలకు కూడా ఈ పెంపును వర్తింప చేసి మీకు అందిస్తున్నాము. మూడు నెలలకు పెంచిన రూ.3000, జూలై నెల పింఛన్ రూ.4000 కలిపి మొత్తం రూ.7000 మీ ఇంటికి తెచ్చి ఇస్తున్నామని చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు. సంక్షేమ పాలకుడు, సామాజిక పింఛన్ విధానానికి ఆద్యుడు అయిన స్వర్గీయ ఎన్టీఆర్ పేరును తిరిగి ఈ పింఛన్ల కార్యక్రమానికి పెట్టాము. ఎన్టీఆర్ భరోసా పేరుతో ఇకపై మీ ఇంటి వద్ద సామాజిక పింఛన్ల పంపిణీ జరుగుతుంది. పెరిగిన పింఛనుతో మీకు ఆర్థిక స్వావలంబన, భరోసా లభిస్తుందని ఆశిస్తున్నాము. ప్రజా భద్రత మా బాధ్యత. ప్రజలు సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాను. ఎప్పుడూ మంచి చేయాలని చూసే ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించమని కోరుకుంటున్నానని చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు.అందరికీ తన సందేశం చేర్చడంతో పాటు కొంత మంది లబ్దిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లాలనుకోవడం ఆసక్తికరంగా మారింది. జులై ఒకటో తేదీనే 90 శాతం పింఛన్లు పంపిణీ చేయాలని ఏపీ సీఎస్ నీరభ్‌కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. విజయవాడలోని తన క్యాంపు కార్యాలయం నుంచి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీపై ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 'జులై 1న 65,18,496 మందికి గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేయాలి. ఇందుకోసం రూ.4,399.89 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. పింఛన్ల పంపిణీ నిమిత్తం ఇతర ప్రభుత్వ విభాగాల సేవలను వినియోగించుకునేందుకు జిల్లా కలెక్టర్లు ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లకు అవసరమైన ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. పింఛన్ల పంపిణీ ప్రక్రియను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలి. సోమవారం ఉదయం 6 గంటల కల్లా పింఛన్ల పంపిణీ ప్రారంభం కావాలి. జులై 1న 90 శాతానికి పైగా పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలి. ప్రభుత్వం బ్యాంకులకు విడుదల చేసిన మొత్తాన్ని శనివారం రాత్రిలోగా అధికారులు విత్ డ్రా చేసుకోవాలి. ఏ బ్యాంకులోనైనా డబ్బులు శనివారం రాత్రి కల్లా ఇవ్వలేకుంటే.. అలాంటి బ్యాంకులు ఆదివారం తెరిచి సంబంధిత పింఛన్ల మొత్తాన్ని అందజేయాలని బ్యాంకు అధికారులకు సీఎస్ నీరభ్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు.

ఈ మేరకు ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీపై సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ కీలక ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్లతో శనివారం సీఎస్ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సమావేశంలో పెన్షన్లకు సంబంధించి పలు కీలక అంశాలపై చర్చించారు. జూలై 1వ తేదీన 65 లక్షల 18వేల 496 మందికి గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా ఇంటింటి ఫించన్లు పంపిణీ చేయనున్నారు. పంపిణీకి సంబంధించి రూ.4 వేల 399.89 కోట్లను విడుదల చేసినట్లు తెలిపారు. అదే విధంగా ఫించన్ల పంపిణీకి ఇతర ఫంక్షనరీల సేవలను కూడా వినియోగించుకునేందుకు జిల్లా కలెక్టర్లు ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్లకు వెంటనే ఆదేశాలు జారీ చేశారు. ఫించన్లు పంపిణీ ప్రక్రియను జిల్లా కలెక్టర్లు గంట గంటకూ పర్యవేక్షించాలని ఆదేశించారు. సోమవారం ఉదయం 6గంటలకు పింఛన్లు పంపిణీ ప్రారంభం కావాలని సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.

## అమరావతిలో ప్రభుత్వ భవనాలు నిర్మాణానికి అడుగులు

మొదటిపేజీ తరువాయి..

క్వార్టర్స్, భవనాలకు కేటాయించిన భూమిని ప్రభుత్వం నోటిఫై చేసింది. ఈ మేరకు మాస్టార్ ప్లాన్ ప్రకారం, జోనింగ్ నిబంధనలను అనుసరించి నోటిఫై చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.నోటిఫై చేసిన గ్రామాల భూమి వివరాలను సీఆర్డీఏ గెజిట్ లో పెట్టింది. రాయపూడి, నేలపాడు, లింగాయపాలెం, శాఖమూరు కొండమరాజు పాలెం గ్రామాల్లోని 1575 ఎకరాల భూమిని నోటిఫై చేసినట్లు సీఆర్డీఏ కమిషనర్ భాస్కర్ వెల్లడించారు. ఈనోటిఫై చేసిన ప్రాంతంలో ఇప్పటికే కొన్ని భవనాల నిర్మాణ పనులు తుదిదశలో ఉన్నాయి. రాజధాని నిర్మాణంలో తొలి విడత



పనులు నోటిఫై చేసిన ప్రాంతంలోనే ప్రభుత్వ భవనాలను నిర్మించనుంది. సీఆర్డీఏ చట్టం సెక్షన్ 39 ప్రకారం.. సీఆర్డీఏ బహిరంగ ప్రకటన జారీచేసింది. ప్రభుత్వ కంప్లెక్స్ భవనాల కోసం నోటిఫై చేస్తున్నట్లు ప్రకటన జారీ చేసింది.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# సచివాలయం ఉద్యోగులతోనే ఇంటివద్దే పింఛన్ల పంపిణీ

### ఎన్‌డిఏ శ్రేణులు ఇంటింటికి వెళ్లి పింఛన్ పంపిణీ సక్రమంగా జరిగేలా చూడాలి

### ఎక్కడా పింఛన్‌దారులకు ఇబ్బంది ఎదురు కాకూడదు

### సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా ఆదేశం




(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, జూన్ 29)

వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, విభిన్న ప్రతిభా వంతులకు ప్రభుత్వం ప్రకటించిన ఎన్ టి ఆర్ భరోసా పథకంలో జులై 1 వ తేదీ నుంచి సచివాలయం సిబ్బంది ద్వారా ఇంటివద్దే పంపిణీ జరుగుతుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు. శనివారం కొండపి నియోజకవర్గం జరుగుమల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డోలా మాట్లాడుతూ ఎన్‌డిఏ ప్రభుత్వం చెప్పిన విధంగా మూడు నెలల పింఛన్‌ను ఏడు వేలుగా, అదే విధంగా ఇతర పింఛన్‌లు నేరుగా ఇంటివద్దనే చెల్లించడం జరుగుతుందని ఆ కార్యక్రమాన్ని ఎన్‌డీఏ నాయకులు శ్రేణులు ప్రత్యక్షంగా పరిశీలించి అర్హులైన అందరికీ అందేవిధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గ్రామాల్లో ఎక్కడైనా పింఛన్ దారులకు ప్రభుత్వం కల్పించే ఎన్టీఆర్ భరోసా పథకం అందాలని ఎక్కడైనా అందక పోతే ఎన్ డి ఎ శ్రేణులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్ డి ఎ శ్రేణులు నాయకులపై బాధ్యత ఎక్కువగా ఉందని క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని మంత్రి పార్టీ శ్రేణులకు హితవు చెప్పారు. శాసన సభ్యుడిగా ఉన్నప్పుడు ఎక్కువ సమయం అందుబాటులో ఉండే అవకాశం ఉండేదని మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కారణంగా రాష్ట్రం అంతా పర్యటనలు, సమీక్షలు ఉంటాయని దాని కారణంగా కొంత సమయం ఇవ్వలేక పోతున్నానని, దానికి కార్యకర్తలు, అభిమానులు అర్ధంచేసుకోవాలన్నారు. కార్యకర్తలకు ఎక్కడ సమస్య ఎదురైనా మంత్రిగానే కాకుండా మీ వాడిగా అందుబాటులో ఉంటానని అండగా ఉంటానని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రిగా కీలక బాధ్యత ఉన్నందున స్థానికంగా తన సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటుందని, అంతే కాకుండా నియోజకవర్గ స్థాయిలో టి డి పి రాష్ట్ర సంఘటన కార్యదర్శి దామచర్ల సత్యనారాయణ, (సత్య) మండల, గ్రామ స్థాయిలో పార్టీ నాయకులు అందుబాటులో ఉంటారని వారు అవసరమైన చర్యలు చేపడతారని పార్టీ శ్రేణులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ బెల్లం సత్యనారాయణ, జరుగుమల్లి మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు పోకూరి రవీంద్ర, టిడిపి నాయకులు సుబ్బారెడ్డి, నల్లమోతు వెంకటేశ్వర్లు, పలువురు జరుగుమల్లి మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# లోక్ అదాలత్‌లో 1060 కేసులు పరిష్కారం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 29)

దేశవ్యాప్తంగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ భాగంగా ప్రకాశం జిల్లా వ్యాప్తంగా అన్ని న్యాయస్థానాలలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో సివిల్ కేసులు 160 , 900 క్రిమినల్ కేసులు ప్రీ లిటిగేషన్ కేసులు 15 ఇరువర్గాల ఆమోదంతో పరిష్కరించినట్టు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ భారతి తెలిపారు ఈ సందర్భంగా బ్యాంకు వ్యాజ్యాల పరిష్కారం ద్వారా దాదాపు ఐదు లక్షల రూపాయలు విలువైన కేసులు మరియు బీమా పరిహారపు కేసుల ద్వారా రెండు కోట్ల రూపాయల కక్షిదారులకు చెల్లింపులు జరిగాయని ఈ లోక్ అదాలత్ లో వ్యాజ్యాన్ని పరిష్కరించుకోవడం వలన ఇరువర్గాలు గెలిచినట్టేనని న్యాయమూర్తి అన్నారు మరియు సివిల్ కేసులో వ్యాజాలను పరిష్కరించుకున్న వారికి కోర్టు ఫీజు తిరిగి ఇవ్వటం జరుగుతుందని అన్నారు ఈ సందర్భంగా సహకరించిన న్యాయవాదులకు కక్షిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు సమస్యల పరిష్కారం కోసం ఆదనపు జిల్లా న్యాయమూర్తులు రాములు, టి రాజా వెంకటాద్రి సీనియర్ సివిల్ న్యాయమూర్తులు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్యాంబాబు జూనియర్ సివిల్ న్యాయమూర్తులు న్యాయవాదులు కోర్టు సిబ్బంది ఎంతో కృషి చేశారని తెలియజేశారు.

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి దోర్నాల నీటి సమస్య





(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, జూన్ 29)

దోర్నాల మండలంలోని పలు గ్రామాలలోని ప్రజలు మంచినీటికి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని విషయాన్ని స్థానిక జనసేన నాయకులు, అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్లడంతో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తక్షణమే దోర్నాల మండలంలోని మంచినీటి సరఫరా పై పూర్తి నివేదిక తనకు అందజేయాలని యర్రగొండపాలెం నియో5జకవర్గ జనసేన ఇంచార్జ్ గౌతమ్ రాజ్ కు తెలియజేయడంతో శనివారం నాడు దోర్నాల పంచాయతీ ఆఫీసులో మండలంలోని మంచినీటి సరఫరాపై ఆర్డబ్ల్యూఎస్ ఏయి, ఆర్డబ్ల్యూఎస్ డి ఈ, పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు, అధికారులను గౌతమ్ రాజ్ ఆరా తీశారు. మండలంలోని అని గ్రామాల ప్రజలకు త్రాగునీరు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని అధికారులు గౌతమ్ రాజ్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు మురళి, జిల్లా జనరల్ సెక్రటరీ కమ్మ వెంకటేశ్వర్లు (పెద్ద పండు), కెవి నాయుడు (చిన్న పండు), చల్లా సురేష్, గుర్రాల ప్రసాద్, జనసేన నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పాలన ప్రజలకు అందుబాటులో ఉండాలి

### సమయ పాలన పాటిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### సానుకూల దృక్పథం యంత్రాంగం ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు జరపాలి

### కొండపి నియోజకవర్గ అధికారులు, సిబ్బందికి

### సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆదేశం

(షణ్ముఖ వెలుగు, కొండపి, జూన్ 29)

మారిన పరిస్థితులు ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ప్రభుత్వ యంత్రాంగం, అధికారులు సిబ్బంది సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల వద్దకు చేరేందుకు సుపరిపాలన అందించేందుకు అంకిత భావంతో పని చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆదేశించారు. శనివారం కొండపి నియోజకవర్గం కేంద్రంలో నియోజక వర్గ సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం కొండపి నియోజకవర్గంలో తొలిసారిగా ఒంగోలు, కనిగిరి రెవెన్యూ డివిజన్ పరిధిలోని మండలాల రెవెన్యూ, పంచాయితీ రాజ్, ఇతర శాఖల అధికారులతో అభివృద్ధి సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు అమలు, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవల గురించి మంత్రి వీరాంజనేయ స్వామి శాఖ వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది తమ కార్య పద్ధతిని మార్చుకుంటూ ప్రజలకు రక్షణ న్యాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యల పై స్పందించాలని, రోజు వారి సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుని సాయింత్రం లోపు సమీక్షించాలని కోరారు. అనంతరం శాఖల వారీగా మండల వారీగా అధికారులతో సమీక్షిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. సమీక్షా సమావేశంలో ఒంగోలు ఆర్‌డీవో సుబ్బారెడ్డి, కనిగిరి ఆర్‌డీవో జాన్ ఎర్విన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# పదవీ విరమణ చేసిన సుభానికి ఆత్మీయ వీడ్కోలు




**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జూన్ 29)**

జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఆఫీసు సబార్డినేట్ గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందుతున్న షేక్ మహబూబ్ సుభానిని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి గ్రేస్ లినోరా, సహచర ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. శనివారం సాయంత్రం స్థానిక డీఐపిఆర్వో కార్యాలయంలో ఈనెలాఖరుకు పదవీ విరమణ పొందుతున్న ఆఫీసు సబార్డినేట్ షేక్ మహబూబ్ సుభానికి ఆత్మీయ వీడ్కోలు సత్కారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి గ్రేస్ లినోరా మాట్లాడుతూ 35 ఏళ్ల 3 నెలలు సమాచార శాఖలో అంకిత భావంతో విధులు నిర్వహించి అందరి ఆదరాభిమానాలు పొందారన్నారు. మహబూబ్ సుభాని, ఆఫీసు సబ్ఆర్డినెట్ గా సర్వీసులో చేసిన సేవలు గురించి తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పదవి విరమణ అనేది సహజమని, వారి సర్వీసులో ఉండగా చేసిన సేవలు సహ ఉద్యోగులకు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ ఏ రమేష్, డివిజనల్ పిఆర్ఓ డి దుర్గా ప్రసాద్‌రావు, సీనియర్ అసిస్టెంట్ సుబ్బమ్మ, పబ్లిసిటీ అసిస్టెంట్ శ్రీనివాస రావు, టైపిస్టు ఇందిర, ధనలక్ష్మి, ఆఫీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జులై 7న హాలో మాదిగ ఛలో వరంగల్



**(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, జూన్ 29)**

మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భవించి 30 సంవత్సరాలు అయిన సందర్భంగా జులై 7 వరంగల్‌లో జరిగే కవాతును జయప్రదం చేయాలని అందులో భాగంగా గ్రామ, మండల, జిల్లా నిర్మాణాన్ని చేపట్టడంలో భాగంగా 29.6.2024న మద్దిపూడి మండలం శివరాయనిపెట గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురిజాల సతీష్, గంట ఇస్సాకు, గంట జీవన్, కొమ్ము బాబులు, తరిమెల నాగేంద్రబాబు, గురజాల నాగయ్య, చిలక బాబురావు, తదితరులు పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ మొయిడి బసవయ్య మాదిగ, మాదిగ ఉద్యోగుల సమైఖ్య కొండపి నియోజకవర్గం కన్వీనర్ బేతపూడి కిషోర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ యువజన విభాగం మండల కన్వీనర్ బేతపూడి కిరణ్ కుమార్ మాదిగ, జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**(షణ్ముఖ వెలుగు, విజయపురి సౌత్, జూన్ 29)**

నాగార్జునసాగర్ పోలీసు స్టేషన్ పరిదిలో కృష్ణానదిపై గల కొత్త బ్రిడ్జ్ ఏపీ వైపు నుంచి 4వ పిల్లర్ ప్రక్కన తక్కువ నీరు కలిగిన నీటి గుంతలో ఒక గుర్తు తెలియని సుమారు 65-70 సంవత్సరాల వయసు కలిగిన మగ మృతదేహం పడి ఉండి రెండు కాళ్ళు విరిగిపోయి ఉన్నాయి. శవం పైన ముదురు ఆకుపచ్చ చారలు గల లేత ఆకు పచ్చ రంగు టి షర్టు, నీలి రంగు కాఫీ రంగు గళ్ళు కలిగిన లుంగీ, కాఫీ రంగు కలిగిన యువరాజ్ కంపెనీ కి చెందిన ఫుల్ డ్రాయర్ ధరించబడి ఉన్నాయి. మెడకు తెల్లని కట్టు కట్టబడి ఉంది. మృతదేహం యొక్క ఆచూకీ తెల్సినవారు నాగర్జునసాగర్ ఎస్ఐ 9440900884, నాగర్జునసాగర్ పోలీస్ స్టేషన్ 08642 278219, మాచర్ల రూరల్ సిఐ 9440796229 అను నెంబర్లకు సంప్రధించవల్సినదిగా కోరారు.

# తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 29)**

జిల్లాలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లాపరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో చైర్‌పర్సన్ జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ జిల్లాలో తాగునీరు సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో పూర్తి చేసిన తాగునీటి పథకాలకు వెంటనే గుత్తేదారులకు బిల్లులు చెల్లించాలని అధికారులు ఆదేశించారు. జిల్లాలో గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనులు పూర్తి చేయాలని అధికారులకు చెప్పారు. జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనులకు బిల్లులు చెల్లించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో వ్యవసాయ సీజన్ నాటికి ఇరిగేషన్ ట్యాంకులు, కాలువల పనుల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల పనులు పూర్తి చేయాలని అధికారులకు చెప్పారు. పూర్తి చేసిన పనులకు బిల్లులు చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో కలువాయి జెడ్పీటీసీ సభ్యులు అనిల్ కుమార్‌రెడ్డి, ఓజిలీ జెడ్పీటీసీ రవీంద్రరాజు, వింజమూరు జెడ్పీటీసీ బాలకృష్ణారెడ్డి, కొండాపురం జెడ్పీటిసి వెంకట్రావు, దొరవారి సత్రం జెడ్పీటిసి రమేష్ దుత్తలూరు జెడ్పీ టిసి లక్ష్మీకాంతమ్మ, కో ఆప్షన్ సభ్యులు అల్లా భక్షు, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ చిరంజీవి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకట్రావు, పంచాయతీరాజ్ ఎస్ఈ అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ నిర్వహించిన మంత్రి డోలా

## సమస్యల పరిష్కారం కోరుతూ మంత్రికి విన్నపాల వెల్లువ









**(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, జూన్ 29)**

గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి స్వయంగా జరుగుమల్లిలో ప్రజా దర్బార్ నిర్వహించారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం కొండపి నియోజకవర్గంలో ప్రప్రథమంగా ప్రజల వద్దకు పాలన తరహాలో జరుగుమల్లిలో మంత్రి నిర్వహించిన ప్రజా దర్బార్ లో ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలు ఇచ్చారు. ప్రజల విన్నపాలు విన్న మంత్రి డోలా సానుకూలంగా స్పందించి తన పరిధిలో ఉండే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచిస్తూ ఆదేశించారు. మంత్రికి వినూత్నంగా వావిలేటిపాడుకి చెందిన న్యాయవాది చల్లా వేణుగోపాల్ తనకు జరిగిన అన్యాయాన్ని మంత్రి దృష్టికి తెచ్చి జరుగుమల్లి పోలీసు అధికారి జిల్లా యంత్రాంగం రెవెన్యూ అధికారులు స్పందించి న్యాయం చేయాలని ఆదేశించినా సంబంధిత పోలీసు అధికారి ఇబ్బందులు పెడుతున్నాడని నకిలీ పట్టా చూపించి మోసగించిన వ్యక్తులతో చేతులు కలిపి తనకు అన్యాయం చేస్తున్నాడని మమ్మల్ని ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేస్తానని బెదిరిస్తున్నాడని మరలా మీరు పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఎడల నా పైన పై అధికారులకు ఫిర్యాదు చేస్తే నేను సెక్షన్ 467ను రద్దుచేసి వారికి స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపిస్తానన్నారు. అంతేగాక మీరు ప్రతిసారి ఈ కేసు గురించి అడిగినా పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ప్రత్యర్థులకు చెప్పి వాళ్లని చట్టానికి దొరక్కుండా చేసే వాళ్ళకి యాంటీస్పాష్టరి బెయిల్ వచ్చేటట్లు చేస్తానని బెదిరిస్తున్నాడని, తమకు న్యాయం చేయాలని బాధితుడు న్యాయవాది వేణుగోపాల్ మంత్రి డాక్టర్‌డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామికి వినతి పత్రం సమర్పించారు. అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి తగిన న్యాయం చేసేందుకు చర్యలు చేపడతామని మంత్రి న్యాయవాదికి హామీ ఇచ్చారు.

# సజావుగా సాగిన జిల్లా ప్రజా పరిషత్ సమావేశం










**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జూన్ 29)**

పాత జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో గౌరవ జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షుడు బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షతన ముఖ్య కార్యనిర్వహణాధికారి మాధురి జిల్లా ప్రజా పరిషత్, ఒంగోలు వారి నిర్వహణలో ప్రకాశం జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశము జరిగింది. ఈ సమావేశానికి పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, శాసనమండలి సభ్యులు తూమాటి మాధవరావు, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాదరెడ్డి, సభ్యులు, మండల పరిషత్ అధ్యక్షులు, ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, బాపట్ల జిల్లా డిఆర్ఓ సత్తి బాబు, మీడియా ప్రతినిధులు హాజరయ్యారు. వందేమాతరం ప్రార్ధనా గీతంతో సమావేశం ప్రారంభించారు. తొలుత ఇటీవల జరిగిన ఎన్నికలలో విజయం సాధించి ఇక్కడకు హాజరైన 25 ఎమ్మెల్యే, ఎంపీలకు జిల్లా పరిషత్ తరపున బూచేపల్లి వెంకాయమ్మ అభినందనలు తెలియజేశారు. అజెండా అంశం మేరకు ముందుగా వ్యవ సాయ శాఖ సంబంధిత అంశాలపై సమీక్షకు 3 జిల్లాల వ్యవసాయాధికారులు వారి వారి నివేదికలతో పాటు గత సమావేశాల్లో సభ్యులు అడిగిన సమస్యలపై అధికారులు తీసుకున్న చర్యలను వివరించాలని జెడ్పీ చైర్మన్ తెలి పారు. అనంతర షెడ్యులు మేరకు ఒక్కొక్కరిగా విద్యాశాఖ, డిఆర్‌డిఏ, గృహ నిర్మాణ శాఖ, ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ, పంచాయత్ రాజ్ గ్రామీ నాభి వృద్ధి శాఖ, సాంఘిక సంక్షేమ శాఖలకు సంబంధించి సమీక్ష నిర్వహించి గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సంబందిత శాఖల అధికారులు సమాధానాలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ ఈ సమావేశంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు తదుపరి సమావేశం లోపు సంబందిత శాఖల అధికారులు తీసుకున్న చర్యల వివరములు తెలపాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ప్రజాపరిషత్ అధ్యకుడు బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశమునకు హాజరైన ఎంపీలకు, ఎమ్మెల్సీలకు, ఎమ్మెల్యేలకు, జడ్పీటిసి సభ్యులకు ఎంపిపిలకు, మూడు జిల్లాల అధికారులకు, మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, స్థాయీ సంఘ సమావేశాలలో ఆమోదించిన అన్ని అజెండా అంశాలకు ఆమోదం తెలుపుతూ సమావేశం ముగించారు.

## మృతురాలి కుటుంబానికి మానవతా సంస్థ ఆర్థిక సాయం





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 29)**

పొదిలి నగర పంచాయితీలోని కంభాలపాడు గ్రామంలో స్వర్గస్తులైన చీకటి అంజమ్మ భౌతిక కాయన్ని సందర్శించి ఆమె కుమార్తెకు రూ.5000ల ఆర్థిక సహాయాన్ని మానవతా సంస్థ కన్వీనర్ యల్లమందారెడ్డి అందించారు. ఆయన వెంట అధ్యక్షులు కళ్ళం సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షుడు అశోక్ బండి, మీడియా ప్రతినిధి షేక్ బాజీ కరీముల్లా, రాజ్ కుమార్, గ్రామస్తులు మల్లాపురం నరసింహం, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలు పరిష్కరించండి

### టీడీపీ నేత గోగినేని రామారావు

### మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం సమర్పణ



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 29)**

ఒంగోలు 35వ డివిజన్ పరిధిలో తాగునీరులో మురికి నీరు కలిసి మంచినీళ్లు మురికి వస్తున్నాయని సుందర్ నగర్ ఏరియాలోని పంచముఖ ఆంజనేయ స్వామి టెంపుల్ వెనుక వైపు రోడ్‌లో తూర్పు వైపున డ్రైనేజీ కాలువ నిర్మించాలని ,రోడ్లో ఏర్పడిన గుంతలను, పూడ్చాలని, హరిత వనం రోడ్లో పడమర వైపు డ్రైనేజీ కాలువ నిర్మించాలని, స్థానికంగా ఉన్న కుక్కలు, కోతుల బెడదని నిర్మూలించాలని, కోరుతూ ఒంగోలు మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావుని కలిసి స్థానిక సమస్యలన్నీ పరిష్కరించాలని కోరుతూ టి ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగినేని రామారావు మెమోరాండం సమర్పించారు. కార్యక్రమంలో దామా శ్రీనివాసులు, మిరియాల కిషోర్ బాబు, గ్రంథే వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## ఎంపీ మాగుంటతో ఆకుపాటి భేటీ



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 29)**

ఇటీవల ప్రకాశం జిల్లా ఎంపీగా పార్లమెంటులో ప్రమాణ స్వీకారం చేసి తొలిసారిగా ఒంగోలు కి వచ్చిన మాగుంట శ్రీనివాసులు రెడ్డిని తన కార్యాలయంలో పామూరు పట్టణ రెండవ ఎంపిటిసి ఆకుపాటి వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ అనుభవజ్ఞుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి విజయానికి కారకుడైన పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా అభివృద్ధిలో నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు ఆకుపాటి మిత్రులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీని విజయవంతం చేయండి

### ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

### కోవూరు నియోజకవర్గ ఎంపీడీఓలతో సమీక్ష సమావేశం

### అధికారులకు సూచనలు చేసిన ఎమ్మెల్యే



**(షణ్ముఖ వెలుగు, కోవూరు, జూన్ 29)**

జులై 1న పెన్షన్ల పంపిణీ సమర్ధవంతంగా నిర్వహించాలని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి కోవూరు నియోజకవర్గ ఎంపీడీవోలను ఆదేశించారు. శనివారం నెల్లూరులోని వీపీఆర్ నివాసంలో నియోజకవర్గ పరిధిలోని కోవూరు, బుచ్చిరెడ్డి పాలెం, విడవలూరు, కొడవలూరు, మరియు ఇందుకూరుపేట ఎంపిడిఒలతో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసుకొని స్థానిక నాయకుల సహకారంతో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. మండల అధికారులు, సచివాలయ సిబ్బందితో గ్రామాల వారీగా టీమ్స్ ఏర్పాటు చేసుకుని స్థానిక నాయకుల పర్యేక్షణలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రణాలికా బద్దంగా అమలు చేయాలని కోరారు. చంద్రబాబు నాయకత్వంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పెన్షన్ల పంపిణీలో నిర్లక్ష్యంగా వ్యవరిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హెచ్చరించారు. లబ్దిదారుల అవసరాలు దృష్టిలో వుంచుకొని వీలైనంత వరకు ఒక్క రోజులోనే పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అధికారులను కోరారు. ఈ సమీక్షా సమావేశంలో కోవూరు నియోజకవర్గ పరిధిలో అయిదు మండలాల ఎంపీడీవోలతో పాటు టీడీపీ సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవారి ఆశీస్సులు కూటమి ప్రభుత్వానికి ఉండాలి

### రాపూరి కోటేశ్వరమ్మ



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జూన్ 29)**

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తే తామంతా వచ్చి బెజవాడ కనకదుర్గమ్మ సేవ కోసం విజయవాడ వచ్చి మొక్కులు తీర్చుకుంటామని ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను మండలంలోని నాగిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన ఎస్టీ కాలనీవాసులు నేడు బెజవాడ కనకదుర్గమ్మ ఆశీస్సుల కోసం బయలుదేరారు. వివరాల్లోకి వెళితే గత కొన్ని సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉన్న నాగిరెడ్డి పాలెం ఎస్టీ కాలనీ అనుమోలు సాంబశివరావు ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య సహకారంతో రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మీద అభిమానంతో వారు నేడు ఎస్టీ కాలనీవాసులందరూ కనకదుర్గమ్మ ఆశీస్సుల కోసం బయలుదేరడం, ఆ తదనంతరం చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామికి అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలకు అండగా నిలుస్తూ ప్రజారంజక పాలన అందించాలని వారు కోరుతూ వారు యాత్ర ప్రారంభించారు. మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు వారి యాత్రకు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్టీ సెల్ ఒంగోలు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి రాపూరి కోటేశ్వరమ్మ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన స్వామి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే విధంగా పరిపాలన చేయాలని, అలానే పొన్నలూరు మండలంలో అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజల మన్ననలు పొందే విధంగా ప్రణాళిక చేయాలని కోరుతున్నామన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో తాగునీరు, డ్రైనేజ్ వ్యవస్థ, మెరుగుపరచి నియోజకవర్గ ప్రజలకు అండగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కంటు గోపి, గుమ్మల వెంకట్రావు, కుర్రపాటి సురేంద్ర, సర్పంచ్ కొర్రపాటి మమత, దాసరి కొండలరావు తోపాటు పలువురు నాయకులు హాజరయ్యారు.

# డయేరియా ఇంటింటి సర్వేకు ప్రజలంతా సహకరించండి



## కమిషనర్ వికాస్ మర్మత్


**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 29)**

డయేరియా వ్యాధి ప్రబలకుండా నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా క్షేత్ర స్థాయిలో వ్యాధి నిర్ధారణను గుర్తించేందుకు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని, ప్రజలంతా సహకరించి వివరాలు వెల్లడించాలని కమిషనర్ వికాస్ మర్మత్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, జిల్లా కలెక్టర్ సూచనల మేరకు సోమవారం నుంచి నగర పాలక సంస్థ పరిధిలో గడప గడపకు పర్యటించి "డయేరియా నివారణా జాగ్రత్తలు - తాగునీటి శుద్ధత"పై ప్రజలందరికీ అవగాహన కల్పించనున్నామని తెలిపారు. సర్వేలో మంచినీటి లభ్యత (మున్సిపల్ కుళాయి, బోరు, చేతిపంపు, బావి, క్యాన్), నాణ్యమైన మంచినీటి అందుబాటు, కుటుంబ సభ్యులలో విరేచనాల లక్షణాలు, చెత్త సేకరణ ప్రతిరోజూ ఇంటి ఇంటికి జరుగుతున్నదా, డ్రైనేజ్ సమస్య ఏదైనా ఉన్నదా, కుటుంబ సభ్యులలో ఎవరికైనా తీవ్ర జ్వరం ఉన్నదా అన్న ప్రశ్నలను సర్వేలో విచారిస్తారని తెలిపారు. డయేరియా లక్షణాలను గుర్తించిన ప్రాంతాల్లో తాగునీటి ప్రమాణాలను పరీక్షించి, కలుషిత నీటి సరఫరాను పునరుద్ధరించడానికి ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపట్టనున్నామని కమిషనర్ తెలిపారు. నగర పాలక సంస్థ పరిధిలో అన్ని డివిజనుల్లో క్రమం తప్పకుండా ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నుంచి సరఫరా అయ్యే తాగునీటి ప్రమాణాలను పరీక్షించి నివేదికలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదించేలా పర్యవేక్షిస్తున్నామని వివరించారు. వాటర్ ట్యాంకులను ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయడం, వివరాలు నమోదు చేయడం, తాగునీటిలో క్లోరినైజేషన్ ప్రక్రియను క్రమం తప్పకుండా అమలు చేయడం, ట్యాంకు పరిసరాలను బ్లీచింగ్ చేయడం, తాగునీటి సరఫరాలో లీకేజీలు గుర్తించి తగిన రిపేర్లు చేయడం, డ్రైను కాలువలకు సమాంతరంగా ఉన్న తాగునీటి లైన్లను గుర్తించి పునరుద్ధరించే చర్యలను క్రమం తప్పకుండా తీసుకునేలా అధికారుల పర్యవేక్షణలో జాగ్రత్తలు వహిస్తున్నామని కమిషనర్ పేర్కొన్నారు. గడప గడపకు తిరిగి తాగునీటి వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించనున్నామని, నీటిని వేడి చేసి చల్లార్చిన తర్వాతే స్వీకరించేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, చేతులను క్రమంతప్పకుండా పరిశుభ్రం చేసుకోవడం వంటి చర్యలను అలవాటు చేసుకునేలా ప్రజలకు అవగాహన పెంచే కార్యక్రమాలను నిర్దేశించి ఉన్నామని కమిషనర్ వెల్లడించారు.

పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని యూనిట్‌గా చేస్తూ సచివాలయం అమెనిటీస్, హెల్త్ కార్యదర్శులను బృందంగా ఏర్పాటు చేసి డయేరియా లక్షణాల ఇంటింటి వివరాలను గుర్తించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, నగర వ్యాప్తంగా ఉన్న ప్రజా మరుగుదొడ్ల నిర్వహణపై ఇంజనీరింగ్ విభాగం అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ పరిశుభ్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారని కమిషనర్ తెలిపారు.

# స్టూడెంట్స్ కిట్స్ అందక విద్యార్థులు ఇబ్బందులు

## తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 29)**

ఒంగోలు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలపై తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడారు. ఒంగోలు జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరై విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై మాట్లాడారు. జిల్లాలో 2023 ఏడాదిలో పదో తరగతి విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గినట్లుగా అధికారులు గణాంకాల్లో పొందుపరిచారని.. గణాంకాల్లో భారీ వ్యత్యాసం కనిపిస్తుందని, ఒకసారి డేటాను సరి చూసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ సరిగా జరగడంలేదని ఇప్పటి వరకు కేవలం 60% శాతం పాఠశాలల్లో మాత్రమే స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ జరిగిందని..మిగిలిన విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్స్ అందక ఇబ్బందులు పడుతున్నారని.. తక్షణమే విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ పంపిణీ చేయాలని విద్యాశాఖ అధికారులను కోరారు. పలు ప్రభుత్వ పాఠశాలల్లో కొన్ని సబ్జెక్టులకు సంబంధించిన టెక్స్ట్ బుక్స్ విద్యార్థులకు ఇంకా అందలేదని.. అందరు విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్ అందజేసేలా చర్యలు తీసుకోవాలని అధికా రులకు కోరారు. గతంలో వర్క్ అజస్ట్మెంట్స్ పై పలు పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులను తిరిగి వెనక్కి రావడం జరిగింది. దీంతో చాలా పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్స్ కొరత ఏర్పడిందని త్వరతగతిన వర్క్ అడ్జస్ట్‌మెంట్‌ను పూర్తి చేసి విద్యార్థులకు నష్టం కలగకుండా చూడాల న్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చాలా చోట్ల నైట్ వాచ్ మెన్ నియామకాలు జరగలేదని, దీనివల్ల పాఠశాలలకు ప్రభుత్వం ఇచ్చిన విలువైన విద్యాసామగ్రికి రక్షణ లేకుండా పోయిందని..కొన్ని చోట్ల విద్యా సామాగ్రి ధ్వంసం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పాఠశాలల్లో నైట్ వాచ్ మెన్ నియామకాలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులను కోరారు. హై స్కూల్ ప్లస్ గా అప్ గ్రేడ్ చేసిన పాఠశాలల్లో ఇంటర్ తరగతుల్లో కేవలం ఆర్ట్స్ గ్రూపులకు మాత్రమే ప్రాధాన్యమిస్తున్నారని, ఎంపీసీ, బైపీసీలాంటి సైన్స్ గ్రూపులు చాలా చోట్ల కనిపించడం లేదన్నారు. సైన్స్ గ్రూపులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతు న్నారని పాఠశాలల్లో ఆర్ట్స్ గ్రూప్‌తో పాటుగా సైన్స్ గ్రూపులు కూడా ప్రవేశపెట్టాలని అధికారులను కోరారు. పదో తరగతి ఫలితాల్లో ఏ యజమాన్య పాఠశాల నుంచి ఎంతమంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.. ఎంతమంది ఉత్తీర్ణత సాధించారు అన్న సమగ్ర డేటాను అధికారులు అందించడం లేదన్నారు. అన్ని పాఠశాలల డేటాను విడివిడిగా అందించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఐఎఫ్‌పీ ప్యానల్ బోర్డులను చాలాచోట్ల వినియోగంలోకి తీసుకురావడం లేదని, తక్షణమే అధికారులు వాటిపై దృష్టి సారించి విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని కోరారు.



# అంగరంగ వైభంగా రొట్టెల పండుగ





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 29)**

నేటి సాయంత్రం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని బారాషాహీద్ దర్గా వద్ద రొట్టెల పండగ ఏర్పాట్లను సంబంధిత వివిధ శాఖల అధికారులతో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కలిసి పరిశీలించారు. రొట్టెల పండగకు సంబంధించి ఎప్పటికప్పుడు నిత్యం కూడా స్థానిక ముస్లిం పెద్దలతో కలసి పర్యవేక్షించాలని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచించారు. వీలైనంత త్వరగా వచ్చే నెల 12వ తేదీ లోపల పనులను పూర్తి నాణ్యతా ప్రమాణాలతో పూర్తీ చేస్తామన్నారు. రొట్టెల పండుగను పూర్తిస్థాయిలో మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, అధికారుల సహకారంతో విజయవంతం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఈద్గా కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం నాయకులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో 52 కేసులు పరిష్కారం



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 29)**

కనిగిరి కోర్టు ఆవరణలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. కనిగిరి కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 52 కేసులు పరిష్కారం అయినట్లు న్యాయమూర్తి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కె.భరత్ చంద్ర తెలిపారు. ఈ సందర్భంగా క్రిమినల్ కేసులు 46, సివిల్ కేసులు2, భరణం కేసులు 4 ఇరువర్గాల వారిని రాజీ కుదిర్చి పరిష్కరించినట్లు జడ్జి తెలిపారు. కక్షలు, కార్పణ్యాలకు వెళ్లకుండా రాజీ మార్గంలో వెళ్లి రాజ మార్గాన్ని అనుసరించాలని జడ్జి కె.భరత్ చంద్ర సూచించారు. చిన్న పొరపాటు క్షణికావేశం కారణంగా గొడవలు, మనస్పర్థలు పెట్టుకొని కేసులు దాకా వెళ్ళి కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని వృథా చేసుకోవడమే కాకుండా, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాజీ మార్గమే రాజా మార్గం అని అన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన ఎంపీ మాగుంట



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 29)**

ఒంగోలులోని ప్రకాశం భవనం లో ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తమిమ్ అన్సారియాని వారి కార్యాలయంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలోని సమస్యల గురించి మాట్లాడారు.

# ప్రజలు గెలిచారు రాష్ట్రం బాగుడుడుతుంది

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 29)**



ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ ఇరియ అద్విజలుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు తనయుడు ఇచ్చిన మాట ప్రకారం పూర్వపు పెంఛన్‌ను రూ.3 వేల నుంచి రూ.4 వేలు పెంచారని టీడీపీ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ గత ప్రభుత్వం దఫదఫాలుగా రూ.250 పెంచుకుంటూ పోయిందన్నారు. కాని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లకే సారి జులై 1వ తేదీన అందిరికీ పెంచిన రూ.7 వేల పెంఛన్‌ను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జులై ఒకటో తేదీన జిల్లా వ్యాప్తంగా ముస్లిం సోదరులు, టీడీపీ నాయకులు కలిసి వాడవాడలా చంద్రబాబునాయుడుకు పాలా భిషేకం ఏర్పాట్లు చేస్తున్నారు. అవ్వా, తాతలకు రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పూర్తిగా మంచానికి పరిమితమైన వారికి, వికలాంగులకు రూ.5 వేల నుంచి రూ.15 వేలు పెంచారని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ముస్లిం సోదరులు మొత్తం కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

# సర్వేపల్లిలో సోమిరెడ్డి దందాలు ప్రారంభం

## మాజీ మంత్రి కాకాణి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 29)

సర్వేపల్లి లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన నెల రోజులలోనే, సోమిరెడ్డి తన అవినీతి కార్యకలాపాలను వేగంగా విస్తరించాడని మాజీ మంత్రి కాకాణి విమర్శించారు. చట్ట ప్రకారం అన్ని అనుమతులున్న లేఅవుట్ యజమానులను బెదిరించి, భారీగా వసూళ్లకు పాల్పడుతున్నాడన్నారు. ఏపీ జెన్కో యాష్ పాండ్ నుంచి నిబంధనలకు విరుద్ధంగా బూడిదను తరలిస్తూ సోమిరెడ్డి, ఆయన కొడుకు రాజగోపాల్ రెడ్డి సొమ్ము చేసుకుంటున్నారన్నారు. సోమిరెడ్డి కృష్ణపట్నం కంటైనర్ టెర్మినల్ విషయంలో వాస్తవాలను వక్రీకరిస్తూ, నోటికొచ్చిన అబద్ధాలు మాట్లాడుతున్నాడన్నారు. కృష్ణపట్నం కంటైనర్ టెర్మినల్ విషయంలో గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి వ్యవహారాలు బాగా జోరందుకుంటున్నాయన్నారు. సోమిరెడ్డి 20 సంవత్సరాల తర్వాత శాసనసభ్యుని హోదాలో కృష్ణపట్నం పోర్టుకు వెళ్లి, కంటైనర్ గురించి అర్ధరహిత వ్యాఖ్యలు చేయడం జరిగిందని ఆరోపించారు. కంటైనర్ టెర్మినల్ తరలి పోవడానికి కారణం మేమంటూ సోమిరెడ్డి మాట్లాడుతున్నాడు. కంటైనర్ వెజల్స్






వస్తున్నాయని కృష్ణపట్నం పోర్టు యజమాన్యం చెబుతుందన్నారు. పోర్టు యాజమాన్యం కంటైనర్ టెర్మినల్ మూయలేదని చెప్తున్నా, సోమిరెడ్డి నానారకాల మాటలు మాట్లాడుతున్నాడన్నారు. గోవర్ధన్ రెడ్డికి కళ్లు కనిపించడం లేదేమో, చుక్కలు వేసుకొని చూడాలని సోమిరెడ్డి వ్యాఖ్యానించడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. సోమిరెడ్డీ.. నేను కళ్లలో చుక్కలు వేసుకోవల్సిన అవసరం లేదు.. నువ్వు నిన్నటి లాగా "చుక్క" వేసుకొని పగలు బయటకు ఎక్కడకు వెళ్లవద్దని సలహా ఇచ్చారు. సోమిరెడ్డి, "చుక్క" ఏదో రాత్రిపూట పుచ్చుకొని, పగటి పూట మానుకుంటే మంచిదని హితవు పలికారు. అధికార పార్టీలో ఉన్న సోమిరెడ్డికి ధైర్యం ఉంటే, కంటైనర్ టెర్మినల్ విషయంలో ఏదైనా పొరపాటు జరిగి ఉంటే విచారణ జరిపించి, నిజాలు బయటపెట్టాలని సవాలు విసిరారు. సోమిరెడ్డి ప్రకటనలకే పరిమితమవుతూ, అవినీతి సంపాదనలో మునిగి తేలడం సరికాదన్నారు.

వైకాపా విధానాలను విమర్శిస్తున్న సోమిరెడ్డికి దమ్ము, ధైర్యం ఉంటే, విచారణ జరిపించి అక్రమాలు వెలికి తీయాలన్నారు. కాకాణికి కళ్లు కనబడటం లేదు, కంట్లో చుక్కలు వేసుకోవాలని సూచించే సోమిరెడ్డికి, పగలు పర్యటనకు వెళ్లేటప్పుడు తాను "చుక్క" వేసుకోకుండా వెళ్లితే మంచిదని సూచిస్తున్నట్లు తెలిపారు. వైసీపీకి చెందిన వారి ఆస్తులను, రాజశేఖర్ రెడ్డి విగ్రహాలను, అభివృద్ధి శిలాఫలకాలను ధ్వంసం చేసేవారు తిరిగి వారే వాటినన్నింటిని పునరుద్ధరించే రోజు వస్తుందని,

సోమిరెడ్డి దేనికోసం ఆదాని కాళ్లు పట్టుకుంటాననంటున్నాడో ప్రజలకు తెలియడం లేదన్నారు. ఎన్నికల్లో కలెక్షన్ కోసం అందరి కాళ్లు పట్టుకున్న సోమిరెడ్డి, ఇప్పుడు ఏ అవసరాల కోసం ఆదాని కాళ్లు పట్టుకుంటాననంటున్నాడో ప్రజలకు తెలియజేయాలన్నారు. సోమిరెడ్డి కలెక్షన్ కోసం కాళ్లు పట్టుకునేందుకు వెళ్లాడో, ప్రజల అవసరాల కోసం వెళ్ళాడో స్పష్టత లేదన్నారు. సోమిరెడ్డీ, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ నెల రోజులలో నువ్వు అవినీతి సొమ్ము సంపాదించలేదని దేవునిపై ప్రమాణం చేయడానికి సిద్ధమా అని అన్నారు. జెన్కో యాష్ పాండ్ నుంచి బూడిద, అక్రమ లేఔట్ల వారిని బెదిరించి, గ్రావెల్ దోపిడికి పాల్పడుతూ, కాంట్రాక్టర్లను బ్లాక్ మెయిల్ చేస్తూ, సోమిరెడ్డి కాసులు దండుకుంటున్నాడన్నారు. సోమిరెడ్డి అవినీతి నియోజకవర్గంలో నెలరోజుల్లోనే కోడై కూస్తుందన్నారు. అధికారం శాశ్వతంగా ఉంటుందని తెదేపా నాయకులు విర్రవీగుతున్నారన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నాయకుల దౌర్జన్యాలు ఎక్కువయ్యాయన్నారు. తెలుగుదేశం నాయకుల ఉడుత బెదిరింపులకు భయపడమన్నారు. అధికారం ఉన్నా లేకపోయినా, ఎవ్వరికీ ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉండి, అండగా నిలబడుతామన్నారు. జిల్లాకు సంబంధించి కానీ, సర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించి కానీ, ప్రజలకు వాచ్‌మెన్ డ్యూటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

## పీజీ సెట్ ఫలితాల్లో శ్రీహర్షిణి విద్యార్థికి స్టేట్ ఫస్ట్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 29)

గత నెలలో జరిగిన ఏపీపీజీసెట్ ఫలితాలలో శ్రీ హర్షిణి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యధిక ర్యాంకులు సాధించారు. పలకిటి ముఖేష్ (హెచ్‌టీ నెం.40652010910) అను విద్యార్థి 87 మార్కులతో స్టేట్ మొదటి స్థానాన్ని సాధించాడు. కాలే వెంకోజీరావు అను విద్యార్థి 80 మార్కులతో స్టేట్ 14వ ర్యాంకు సాధించాడు. వెలమకన్నీ వెంకట సాయి సత్యలత స్టేట్ 20వ ర్యాంకును సాధించింది. ఎస్‌కే తస్మిన్ భాను స్టేట్ 24వ ర్యాంకును సాధించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని శ్రీ హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ ఒకే కళాశాల నుంచి పీజీ సెట్ ఫలితాలలో టాప్ 30 లోపు నలుగురు విద్యార్థులు ర్యాంకులు సాధించటం ఇదే ప్రథమం తెలిపారు. ఇవే కాకుండా ప్రతి ఏడాది క్రమం తప్పకుండా యూనివర్సిటీ స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు శ్రీహర్షిణి విద్యార్థులు ఉండటం చాలా ఆనందకరమైన తెలిపారు. ఇవే గాక డిగ్రీతోపాటు విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్మెంట్స్ ద్వారా ఉద్యోగాలు కల్పిస్తున్న ఏకైక విద్యాసంస్థ శ్రీహర్షిణిఅని తెలియజేశారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు క్యాంపస్ ప్లేస్మెంట్స్ ద్వారా 775 మంది విద్యార్థులకు ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులు మిత్రులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ దాది ఆంజనేయులు, పీజీ కోఆర్డినేటర్ శ్రీనివాసులురెడ్డి, ఏవో ర్యాంకర్స్ శ్రీనివాసరావు, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కక్షిదారులకు ఉచిత అన్నదానం

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 29)

సమాజ అభివృద్ధికి తోడ్పడుతూనే మరోవైపు అనేక సామాజిక, సేవా కార్యక్రమాలను కొనసా గిస్తూ ముందుకు వెళ్తున్న సంస్థ మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ అని ఆ సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ వెంకటేశ్వర్లు, గుంటక



చెన్నారెడ్డి లు అన్నారు. జాతీయ కక్షిదారులకు లోక్ అదాలత్ కార్యక్రమం సందర్భంగా శనివారం స్థానిక కోర్టు ప్రాంగణంలో జిల్లా ఆరవ అదనపు న్యాయమూర్తి ఎం శుభవాని, న్యాయమూర్తులు దేవేంద్రరెడ్డి, జె కిషోర్ కుమార్, తదితరుల సమక్షంలో కక్షిదారులకు మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు భూపని కాశయ్య మాట్లాడుతూ ఆర్థిక పరమైన అంశాలను దృష్టిలో ఉంచుకొని మానవతా దృక్పథంతో కక్షీ దారులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం హర్షనీయమని అన్నారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మాజీ అధ్యక్షురాలు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి మాట్లాడుతూ మృతి చెందిన వారికి ఫ్రీజర్ బాక్స్, శాంతి రథాన్ని తమ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అలాగే నిరుపేదలకు వారి ఆర్థిక అభివృద్ధికి దోహదపడే విధంగా పనిముట్లు, ఆర్థిక సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో మానవతా సంస్థ పనితీరును మరింత మెరుగుపరిచి సమాజ హితం కోసం కృషి చేయనున్నట్లు వనజాక్షి అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రెటరీ యద్దనపూడి అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు ఉమ్మడి రవీంద్రనాథ్, ఎపిపిలు డి గాంధీరెడ్డి, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కంది నారాయణ రెడ్డి, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ఆర్‌కేజి నరసింహం, బి డేవిడ్ స్టోన్, డాక్టర్ ఐ బాల సుబ్బారావు, పీవి కృష్ణారావు, ఓ భాగ్యలక్ష్మి, కామిశెట్టి మల్లేశ్వరి, కక్షి దారులు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. లోక్ అదాలత్ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు ఎస్ వెంకటేశ్వర్లు, సెక్రెటరీ గుంటక వనజాక్షి చెన్నారెడ్డి దంపతులకు జిల్లా ఆరవ అదనపు న్యాయమూర్తి ఎం శుభవాని, న్యాయమూర్తులు దేవేంద్రరెడ్డి, జె కిషోర్ కుమార్‌లు శాలువా కప్పి అభినందనలు తెలిపారు.

## ఏపీలాసెట్ 2024 ఫలితాలలో శ్రీ ప్రతిభ విద్యార్థుల ప్రతిభ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 29)

ఈ నెల 27వ తేదీ గురువారం విడుదలైన ఏపీలాసెట్-2024 పరీక్షా ఫలితాలలో శ్రీ ప్రతిభ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారని కళాశాల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు. న్యాయ కళాశాలలో ప్రవేశాల కోసం నిర్వహించిన ఏపీలాసెట్-2024 ఫలితాలలో శ్రీ ప్రతిభ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారని కళాశాల యాజమాన్యం తెలిపారు. ఐదేళ్ల లా కోర్సులో వజ్రా ప్రియ 725, నలగట్ల కవిత 1658, మారంరెడ్డి వైష్ణవి 2239 స్టేట్ ర్యాంకులు సాధించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, అభినందనలు తెలిపారు.

## నేడు విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 29)

ఈ నెల 30వ తేదీ ఆదివారము సెలవు దినమయినా జిల్లాలోని అన్ని విద్యుత్ రెవిన్యూ కార్యాలయాల్లో విద్యుత్ బిల్లులు వసూలు కేంద్రాలు యథావిధిగా పనిచేస్తాయన్నారు. వినియోగదారులు ఈ అవకాశమును గ్రహించి విద్యుత్ చార్జీలను చెల్లించాలని కోరారు. అదేవిధంగా మీరు నేరుగా ఇంటివద్దనుండే విద్యుత్ బిల్లులను చెల్లించే సౌకర్యాన్ని విద్యుత్ సంస్థలు కల్పించటం జరిగింది. మీరు ఏపీసిపిడిసియల్ కస్టమర్ యాప్ ద్వారా మీరు ఇంటివద్ద నుండే మీ యొక్క విద్యుత్ సర్వీస్ నెంబర్ ను యాప్‌లో రిజిస్టర్ చేసుకుని, దీని ద్వారా మీ యొక్క విద్యుత్ బిల్లులను చెల్లించవచ్చున్నారు. అంతేగాక ఇతర అనగా పేటీయం, గూగుల్ పే, ఫోన్ పే, బీహెచ్‌ఐఎం, బిల్ డెస్క్ యాప్‌ల ద్వారా కూడా మీయొక్క విద్యుత్ బిల్లులను చెల్లించవచ్చునని ప్రకాశం జిల్లా విద్యుత్‌శాఖ ఏపీసిపిడిసియల్, సూపరింటెండింగ్ ఇంజనీర్ కేవీజి సత్యనారాయణ తెలిపారు.

# ఇప్పటికీ వాళ్లే నాకు స్ఫూర్తి



"కష్టనష్టాల్ని కూడా స్వీకరించినప్పుడే చిత్రపరిశ్రమలో నటిగా నిలదొక్కుకోగలం" అని అంటోంది కథానాయిక మృణాల్ ఠాకూర్. ఓ పక్క కథానాయికగా మంచి అవకాశాలు అందుకుంటూనే ఇటీవలే విడుదలైన 'కల్కి2898 ఎ.డి'లో అతిథి పాత్రలో తళుక్కున మెరిసిందీమె. ఇందులో తన నటనకు గానూ మంచి ప్రశంసలు అందుకుంటోంది. త్వరలో 'పూజా మేరీ జాన్'తో తెరపై సందడి చేయడానికి సిద్ధమవుతోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మృణాల్ తను ఎంచుకునే పాత్రలు, రాబోయే ప్రాజెక్టుల గురించి కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకుంది.

నేను తెరపై కనిపించాలని ఎప్పుడూ కోరుకోలేదు. నటి కావాలనేది నా చిన్ననాటి కల కాకపోయినా.. విధి నన్ను నటనా ప్రపంచంలోకి అడుగుపెట్టేలా చేసింది. దాదాపు 18ఏళ్ల వయసులోనే బుల్లితెరపైకి వచ్చిన నాకు.. నువ్వు ఇది చేయలేవని ఎవరైనా అంటే.. వారి మాటలను సవాలుగా తీసుకొని నిరూపించడం అలవాటు. ఆ సవాళ్లే నా సంకల్పానికి ఆజ్యం పోశాయి. నేను కళాశాలలో ఉన్నప్పుడు ఓ వ్యక్తి నా గురించి తక్కువ చేసి మాట్లాడారు. అది తప్పు అని నిరూపించుకోవాలని నిర్ణయించుకున్నాను. ఆ క్షణమే నన్ను ఆడిషన్‌కి నడిపించింది. అలా టెలివిజన్ రంగంలోకి అడుగుపెట్టాను.

నేను ఎప్పుడూ విజయాల గురించి పెద్దగా ఆలోచించను. ముందున్న ప్రయాణంపై మాత్రమే దృష్టి పెడతాను. ఒక నటిగా ఎదగడానికి నిరంతం కృషి చేయాలనేది నా అభిప్రాయం. కొన్ని సార్లు మనం ఎంచుకునే కథలు, పాత్రలు ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేకపోవచ్చు. నష్టాలు కూడా ప్రతి నటుడి జీవితంలో ఒక భాగమని నమ్ముతాను. చేసిన తప్పుల్ని స్వీకరించినప్పుడే చిత్రపరిశ్రమలో నటిగా ఎదగడానికి దోహదపడుతుంది.

నేను ప్రాజెక్టులు ఎంచుకునేటప్పుడు నా విలువలకు అనుగుణంగా.. ప్రేక్షకులకు దగ్గరయ్యే కథనాలకు ప్రాధాన్యమిస్తాను. ఒక నటిగా నా పరిధిని మాత్రమే పరిమితం చేసే పాత్రలకు నేను చాలా దూరంగా ఉంటాను. ప్రతి ప్రాజెక్ట్‌తో సమాజాన్ని ప్రభావితం చేయడమే లక్ష్యం కానప్పటికీ, అర్థవంతమైన సందేశాలను అందించే కథాంశాలకు నేను ఆకర్షితురాలిని. 'లవ్ సోనియా', 'సూపర్ 30'లాంటి ప్రాజెక్టులు అప్పుడు ఒప్పుకోవడానికి కారణం కూడా ఇదే. ఎంచుకునే పాత్రల్లో రిస్క్ తీసుకోవడం చాలా ఇష్టం. ఇవే నన్ను నేను నిరంతరం మెరుగుపరుచుకునేలా చేస్తాయి. భాషతో సంబంధం లేకుండా ఆకట్టుకునే కథలతో ప్రపంచ ప్రేక్షకులకు చేరువ కావాలనుకుంటున్నాను. ప్రస్తుతం నా లక్ష్యం అదే.

'హాయ్ నాన్న', 'సీతారామం' లాంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకులు అందించిన ప్రేమను ఎప్పటికీ మర్చిపోలేను. ఇటీవలే విడుదలైన 'కల్కి 2898ఎ.డి'లో కూడా అతిథి పాత్రలో నటించినందుకు మంచి ప్రశంసలు వస్తున్నాయి. నిజానికి ఇందులో అతిథి పాత్ర చేయాలని చిత్రబృందం నన్ను సంప్రదించినప్పుడు నేను ఈ ప్రాజెక్టు గురించి ఏం అడగలేదు. కనీసం సినిమా కథ గురించి, నా పాత్ర గురించి తెలియకుండానే ఒప్పుకున్నాను. ఎందుకంటే కచ్చితంగా కల్కి విడుదలయ్యాక సంచలనం సృష్టిస్తుందని ముందే తెలుసు. ఇలాంటి గొప్ప ప్రాజెక్టులో భాగం అయినందుకు సంతోషంగా ఉంది. చిత్రపరిశ్రమకు వచ్చినప్పటి నుంచి ఎంతో మంది నటీనటులను ఆదర్శంగా తీసుకుంటూ ముందుకు సాగుతున్నాను. వహీదా జీ, మధుబాలా, స్మితా పాటిల్ లాంటి దిగ్గజాలు పరిశ్రమపై చెరగని ముద్ర వేశారు. ఇప్పటికీ నేను వారినే స్ఫూర్తిగా తీసుకుంటాను. త్వరలో నేను నటిస్తున్న 'పూజా మేరీ జాన్' విడుదలకు సిద్ధంగా ఉంది. వచ్చే నెలలో నా తదుపరి ప్రాజెక్టు చిత్రీకరణను మొదలు పెట్టబోతున్నాను.

# జంటగా మురిపించేనా





'కేజీఎఫ్' సిరీస్ సినిమాలతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది శ్రీనిధి శెట్టి. ఇప్పుడామె సిద్ధు జొన్నలగడ్డ నటిస్తున్న 'తెలుసు కదా' చిత్రంతో తెలుగులోకి అడుగు పెడుతున్న సంగతి తెలిసిందే. ఇప్పుడిది చిత్రీకరణ దశలో ఉండగానే ఆమె తెలుగులో మరో అవకాశం అందుకున్నట్లు తెలిసింది. ప్రస్తుతం రానా హీరోగా ఆర్కా మీడియా వర్క్స్ పతాకంపై ఓ సినిమా నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కిశోర్ అనే కొత్త దర్శకుడు దీన్ని తెరకక్కించనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో శ్రీనిధి నాయికగా కనిపించనున్నట్లు సమాచారం. ఇప్పటికే దీనికి సంబంధించిన చర్చలు పూర్తయినట్లు ప్రచారం వినిపిస్తోంది. రానా ప్రస్తుతం రజనీకాంత్‌తో కలిసి 'వేట్టయాన్'లో నటించారు. అలాగే తేజ దర్శకత్వంలో 'రాక్షస రాజ్యం' చేయాల్సి ఉంది.


# 'బెంజ్'లోకి ఈ ఇద్దరూ





'ఖైదీ', 'విక్రమ్' సినిమాలతో ప్రేక్షకుల్ని మెప్పించిన దర్శకుడు లోకేశ్ కనగరాజ్. ఇప్పుడాయన కథతో 'రెమో' ఫేమ్ భాగ్యరాజ్ కన్నన్ తెరకెక్కిస్తున్న చిత్రం 'బెంజ్'. రాఘవ లారెన్స్ హీరోగా నటిస్తున్న ఈ సినిమా త్వరలో చిత్రీకరణ ప్రారంభించుకోనుంది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడీ చిత్రంలోని మిగిలిన ప్రధాన తారాగణాన్ని ఖరారు చేసే పనిలో పడింది చిత్ర బృందం. ఇందులో భాగంగా దీంట్లో ప్రతినాయకుడిగా ఫహాద్ ఫాజిల్‌ను.. మరో ముఖ్య పాత్ర కోసం ఎస్.జె.సూర్యను ఎంపిక చేసినట్లు సమాచారం. సూర్య ఇటీవలే లారెన్స్‌తో 'జిగర్ తండ డబుల్ ఎక్స్'లో సందడి చేయగా.. ఫహాద్‌కు మాత్రం ఆయనతో ఇదే తొలి సినిమా. విభిన్నమైన యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు తెలుస్తోంది.

# రివ్యూ: 'కల్కి 2898 ఏడీ'..



**చిత్రం:** కల్కి 2898 ఏడీ్మ్మ నటీనటులు: ప్రభాస్, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొణె, దిశా పటానీ, రాజేంద్రప్రసాద్, బ్రహ్మానందం, శోభన, స్వాస్థ ఛటర్జీ, పశు పతి, కీర్తి సురేశ్ (వాయిస్‌ఓవర్), విజయ్ దేవరకొండ, మృణాళ్‌ఠాకూర్, దుల్కర్ సల్మాన్ తదితరుల్మ్మ సంగీతం: సంతోష్ నారాయణన్మ్మ ఎడిటింగ్: కోటగిరి వెంకటేశ్వరావ్మ్మ సినిమాటోగ్రఫీ: జోర్డే స్టోవిల్కోవిచ్మ్మ సంభాషణలు: సాయి మాధవ్ బుర్రామ్మ నిర్మాత: సి.అశ్వనీదత్మ్మ కథ, స్క్రీన్‌ప్లే, **దర్శకత్వం:** నాగ్ అశ్విన్మ్మ విడుదల తేదీ: 27-06-2024

'బాహుబలి' చిత్రాల తర్వాత ప్రభాస్ పూర్తిగా పాన్ ఇండియా హీరో అయిపోయారు. అందుకు తగినట్లే ఆయన ఎంచుకునే కథలు ఉంటున్నాయి. ఇక 'మహానటి' తీసి జాతీయ స్థాయిలో తనదైన ముద్ర వేశారు నాగ్ అశ్విన్. వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా అంటే అంచనాలు భారీగానే ఉంటాయి. అందుకు తగినట్లుగానే ఓ పాన్ వరల్డ్ సబ్జెక్ట్‌ను ఎంచుకుని పురాణాలను ముడిపెడుతూ 'కల్కి 2898 ఏడీ' తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. భారీ బడ్జెట్, నాలుగేళ్ల నిర్మాణం, అమితాబ్, కమల్ వంటి అగ్ర తారాగణం నటించడంతో యావత్ భారతీయ సినీ పరిశ్రమ దృష్టిని ఆకర్షించింది. మరి ఆ అంచనాలను ఈ చిత్రం అందుకుందా? ప్రభాస్ ఖాతాలో హిట్ పడిందా? వెండితెరపై నాగ్ అశ్విన్‌చేసిన మేజిక్ ఏంటి?

కథేంటంటే కురుక్షేత్రం తర్వాత ఆరు వేల ఏళ్లకు మొదలయ్యే కథ ఇది. భూమిపై తొలి నగరంగా పురాణాలు చెబుతున్న కాశీ, అప్పటికి చివరి నగరంగా మిగిలి ఉంటుంది. భూమిపై ఉన్న అన్ని వనరులను పీల్చేసి స్వర్గంలాంటి కాంప్లెక్స్‌ని నిర్మించి పాలిస్తుంటాడు సుప్రీం యాస్కిన్ (కమల్‌హాసన్). కాశీలో బౌంటీ ఫైటర్ అయిన భైరవ (ప్రభాస్) యూనిట్స్‌ని సంపాదించి కాంప్లెక్స్‌కి వెళ్లి అక్కడ స్థిరపడిపోవాలనే ప్రయత్నాల్లో ఉంటాడు. సుప్రీం యాస్కిన్ తలపెట్టిన ప్రాజెక్ట్ కె కోసం, కాంప్లెక్స్ సైన్యం కాశీకి వచ్చి గర్భం దాల్చే అవకాశాలున్న అమ్మాయిల్ని కొనుగోలు చేసుకుని వెళుతూ ఉంటుంది. అలా ఎంతోమంది అమ్మాయిల్ని ప్రాజెక్ట్-కె కోసం గర్భవతుల్ని చేసి, వారి నుంచి సీరమ్ సేకరిస్తూ ప్రయోగాలు చేపడుతుంటారు. అలా సుమతి (దీపికా పదుకొణె) కాంప్లెక్స్‌లో చిక్కుకుపోయి గర్భం దాలుస్తుంది. మరోవైపు రేపటి కోసం అంటూ శంబల ప్రజలు ఎన్నో త్యాగాలు చేస్తూ ఓ తల్లి కోసం ఎదురు చూస్తుంటారు. ఆ తల్లి సుమతి అని నమ్ముతారు. మరి ఆమెని కాంప్లెక్స్ ప్రయోగాల నుంచి ఎవరు కాపాడారు? చిరంజీవి అయిన అశ్వత్థామకీ, భైరవకీ సంబంధం ఏమిటి?సుప్రీం యాస్కిన్ ప్రాజెక్ట్ - కె లక్ష్యమేమిటి?అన్నది తెలియాలంటే సినిమా చూడాల్సిందే!

**ఎలా ఉందంటే:** హాలీవుడ్ చిత్రాలు చూస్తున్నప్పుడు మనం ఇలాంటి సినిమాలు తీయలేమా? ఇలా ప్రపంచం మొత్తాన్ని కూర్చోబెట్టి మన కథలు చెప్పలేమా?అనే ప్రశ్నలు తలెత్తుతూ ఉంటాయి. ఆ ప్రయత్నాన్ని విజయవంతంగా మనదైన కథతో చేసి చూపించారు దర్శకుడు నాగ్ అశ్విన్ (%ఈరిజీలిబీశిళిజీ శ్రీబీవీ జురీనీగీరిదీ%). కళ్లు చెదిరే విజువల్స్, లీనం చేసే కథ, బలమైన పాత్రలతో మన రేపటి సినిమా కోసం బాటలు వేశాడు. హాలీవుడ్ సినిమాల స్ఫూర్తితో కూడిన పాత్రలు, కల్పిత ప్రపంచాలు ఈ సినిమాలో కనిపించినప్పటికీ, వాటికి మన పురాణాల్ని మేళవిస్తూ కథ చెప్పిన తీరు అబ్బుర పరుస్తుంది.

కురుక్షేత్ర సంగ్రామం సన్నివేశాలతో సినిమా ప్రారంభమవుతుంది. కథా ప్రపంచాన్ని, పాత్రల్ని పరిచయం చేస్తూ మెల్లగా అసలు కథలోకి తీసుకెళుతుంది సినిమా. ప్రభాస్ కూడా ఆలస్యంగానే తెరపైకొస్తాడు. నీటి జాడ లేని భవిష్యత్తు కాశీ నగరం, ఆక్సిజన్ కోసం, ఆహారం కోసం తల్లడిల్లే ప్రజలు, కాంప్లెక్స్ దురాగతాలు కథలో లీనం చేస్తాయి. పాన్ ఇండియా ట్రెండ్ మొదలయ్యాక అడుగడుగునా హీరోల ఎలివేషన్ సన్నివేశాల్ని చూపిస్తూ సగం సినిమాని నడిపిస్తుంటారు దర్శకులు. కానీ, నాగ్ అశ్విన్ ఇందులో హీరోయిజం కంటే కూడా, కథకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తూ సన్నివేశాల్ని మలచడం విశేషం. కథలోని మూడు ప్రపంచాలు వేటికదే భిన్నంగా ఉండేలా ఆవిష్కరించిన తీరు కట్టి పడేస్తుంది. ప్రథమార్ధంలో అక్కడక్కడా సన్నివేశాల్లో కొంత వేగం తగ్గినట్టు అనిపించినా ప్రభాస్, అమితాబ్ బచ్చన్ మధ్య సన్నివేశాలు మొదలైనప్పటి నుంచి తర్వాత ఏం జరుగుతుందనే ఉత్సుకత మొదలవుతుంది. చిన్న పిల్లలు సైతం ఇష్టపడేలా ప్రభాస్ పాత్ర కామిక్ టచ్‌తో సాగుతుంది.

ఎవరీ అశ్వత్థామ.. కృష్ణుడు అతడికి ఇచ్చిన శాపం ఏంటి?

ప్రభాస్ చేసే తొలి ఫైట్, కాంప్లెక్స్‌లో దిశా పటానీతో కలిసి చేసే సందడి, విరామానికి ముందు వచ్చే సన్నివేశాలు ప్రథమార్ధానికి హైలైట్. ద్వితీయార్ధంలోనూ అమితాబ్, ప్రభాస్ మధ్య సన్నివేశాలు, సుమతి పాత్రతో ముడిపడిన కథ కీలకం. పతాక సన్నివేశాలు సినిమాని మరో స్థాయిలో నిలబెట్టాయి. భారతీయ పురాణాల్లోని సూపర్‌హీరోలు ఎలా ఉంటారో మచ్చుకు కొంచెం చాటేలా ఉంటాయి ఆ సన్నివేశాలు. రెండో భాగం సినిమా కథ భైరవ %జరీ% యాస్కిన్‌తో ఉంటుందనే సంకేతాలతో తొలి భాగం కథ ముగుస్తుంది. ప్రభాస్ పాత్రకు సంబంధించి క్లైమాక్స్‌లో వచ్చే ట్విస్ట్ అభిమానులతో విజిల్స్ వేయించడం ఖాయం. భవిష్యత్తు కాశీకీ, కాంప్లెక్స్‌కీ మధ్య కొన్ని సన్నివేశాలు లాజిక్‌కి దూరంగా ఉన్నా, వెండితెరపై ఓ కొత్త ప్రపంచాన్ని తెరపై ఆవిష్కరించడంలో దర్శకనిర్మాతలు, సాంకేతిక బృందం విజయవంతమైంది. భారతీయ సినిమాని మరో మెట్టు ఎక్కించిన సినిమాగా ఇది నిలుస్తుంది.

ఎవరెలా చేశారంటే: ప్రభాస్ తన కటౌట్‌కి తగ్గ పాత్రలో ఒదిగిపోయారు. కథే ప్రధానంగా సాగే సినిమా కావడంతో ప్రభాస్‌తో పాటు ఇతర పాత్రలూ బలంగా కనిపిస్తాయి. కొన్నిసార్లు కథంతా అమితాబ్ బచ్చన్, దీపికా పదుకొణె చుట్టూనే సాగుతున్నట్టు అనిపిస్తుంది. అమితాబ్ బచ్చన్ ఇమేజ్, ఆయన నటన ఈ సినిమా కి బాగా ఉపయోగపడింది. ఈ వయసులోనూ ఆయన పోరాట ఘట్టాలు చేసిన తీరు ప్రేక్షకుల్ని కట్టి పడేస్తుంది. బాహుబలి ప్రభాస్ కటౌట్‌కి దీటుగా కనిపించే పాత్రలో మరొకరిని ఊహించలేని విధంగా అమితాబ్ బచ్చన్ నటించారు. డీ గ్లామరస్‌గానే అయినా దీపికా పదుకొణె బలమైన పాత్రలో కనిపిస్తుంది. దిశా పటానీ పాత్ర అలా మెరిసి, ఇలా మాయమైపోతుంది. శోభన, అన్నాబెన్, పశుపతి, మానస్ పాత్రలో స్వాస్థ ఛటర్జీ తదితరులు పోషించిన పాత్రల పరిధి తక్కువే అయినా ప్రభావం చూపించారు. బ్రహ్మానందం, ప్రభాస్‌తో కలిసి కొన్ని నవ్వులు పంచారు.

సుప్రీమ్ యాస్కిన్‌గా విలన్ పాత్రలో కమల్‌హాసన్‌కనిపిస్తారు. ఆయన గెటప్ భయపెట్టేలా ఉంటుంది. ఇందులో ఆ పాత్ర పరిధి తక్కువే అయినా, పరిచయం చేసిన తీరు, మంచితనం ఎలా మారుతుందో చెప్పే కొన్ని మాటలు ఆలోచింపజేస్తాయి. రెండో భాగంలో మాత్రం భూకంపమే అని సంకేతాలిచ్చారు. మరోవైపు మూడు గంటలు నిడివి ఉన్నా సినిమా అలా సాగిపోతూ ఉండటానికి కారణం అతిథి పాత్రలు. అవి కనిపించిన ప్రతిసారీ థియేటర్‌లో ఓ జోష్ వస్తుంది. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన పేర్లు రామ్‌గోపాల్ వర్మ, రాజమౌళి, విజయ్ దేవరకొండ, మృణాళ్ ఠాకూర్, దుల్కర్ సల్మాన్ తదితర పాత్రలు కథానుసారం ప్రవేశపెట్టిన తీరు అలరిస్తుంది.

సాంకేతికంగా సినిమా ఉన్నతంగా ఉంది. సంతోష్‌నారాయణ్ నేపథ్య సంగీతం, జోర్డే కెమెరా పనితనం చిత్రానికి ప్రధానబలం. ప్రొడక్షన్ డిజైన్, విజువల్ ఎఫెక్ట్స్ సినిమాని మరోస్థాయిలో నిలబెట్టాయి. 'నిజానికి నమ్మకంతో పనిలేదు సమయం వచ్చినప్పుడు కళ్ల ముందే కనిపిస్తుంది' వంటి సంభాషణలు బాగున్నాయి. దర్శకుడు నాగ్ అశ్విన్ విజువలైజేషన్, ఆయన చెప్పిన కథ మనసుల్ని హత్తుకుంటుంది. వైజయంతీ మూవీస్ సంస్థ నిర్మాణం స్ఫూర్తి దాయకం. ఆ సంస్థ యాభయ్యేళ్ల ప్రయాణానికి దీటైన సినిమా

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com